teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...

తెలుగు దిన పత్రిక


## ఇస్రో వందో ప్రయోగం విజయవంతం

భారతదేశానికి ఒక గొప్ప విజయమని ప్రశంసలు

ఎమ్మెల్యే హరీశ్‌రావు హర్షం వ్యక్తం



02


ములుగు | సంపుటి : 03 | సంచిక : 265 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 30 జనవరి 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.





# పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం కసరత్తు

## ఫిబ్రవరి 2లోపు అందనున్న కుల గణన రిపోర్ట్

రిపోర్టు వచ్చాక ఎన్నికలపై నిర్ణయానికి రానున్న సర్కార్

ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్న ఎన్నికల సంఘం



తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలపై కసరత్తు చేస్తోంది. సమగ్ర కుల గణన కోసం ఏర్పాటు చేసిన డెడికేషన్ కమిషన్.. ఫిబ్రవరి 2లోపు నివేదిక అందించనుంది. ఆ రిపోర్టు వచ్చాక పంచాయతీ ఎన్నికలపై రేవంత్ సర్కార్ ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరిలోనే ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

## వరంగల్లో ఉగ్రవాదుల కదలికలు..?



తీవ్ర కలకలం రేపుతున్న పెద్దఎత్తున ఆరోపణలు

చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం




వరంగల్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): వరంగల్ లో ఉగ్రవాదుల కదలికలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. నగరానికి చెందిన వ్యక్తికి పాకిస్తాన్ ఉగ్రవాదులతో లింకులు ఉన్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు గుప్పుమన్నాయి. ఉగ్రవాదుల కదలికల ప్రచారంతో వరంగల్‌లో తీవ్ర కలకలం రేగుతోంది. వరంగల్ జానిపీరీలకు చెందిన జక్రియాకు పాకిస్తాన్

మిగతా 2 లో



## తెలంగాణలో మోగనున్న మరో ఎన్నికల నగారా

ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల

తెలంగాణ బ్యూరో, జనవరి జనవరి 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మరో ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఎన్నికలకు నోటిఫికేషన్

మిగతా 2 లో



## ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు అంశంపై స్పష్టతనిచ్చిన సర్కార్

విరమణ వయస్సు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదు

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచే అంశంపై తెలంగాణ సర్కారు స్పష్టతనిచ్చింది. ఉద్యోగుల పదవీ విరమణ

మిగతా 2 లో

## ఓట్ల ముందు ప్రకటనలు, తర్వాత విస్మరించడం బీఆర్ఎస్ నైజం

అధికారంలో ఉన్నప్పుడు మరుపులు

అధికారం పోగానే అరుపులు

కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీతక్క సీరియస్



తెలంగాణ బ్యూరో, జనవరి 29 (తీన్మార్ న్యూస్): 2018 అసెంబ్లీ ఎన్నికల ముందు రైతు బంధు, హుజూరాబాద్ ఉప ఎన్నికల కోసం దళిత బంధు, జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు

మిగతా 2 లో



02

## సమగ్ర కుల గణనపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

దేశవ్యాప్తంగా సర్వే అందరి దృష్టిని ఆకర్షించింది

సిద్ధమైన సర్వేకు సంబంధించిన ముసాయిదా

ఒకటి రెండు రోజుల్లో సమర్పిస్తాం



02

## మేయర్‌పై అవిశ్వాస తీర్మానం సాధ్యమయ్యే అంశం కాదు

కాంగ్రెస్ కార్పొరేటర్లకు మంత్రులు పొన్నం, శ్రీధర్ సూచనలు



## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై కేటీఆర్ విమర్శలు

కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి వెంకట్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

జిల్లాను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం

.. వివరాలు 2లో



## ప్రజాపాలన మాటలకే పరిమితమైంది

ఎక్స్ వేదికగా మాజీ మంత్రి టి.హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన ప్రజాపాలన మాటలకే పరిమితమైందని బీఆర్ఎస్ మాజీ మంత్రి టి.హరీష్ రావు ఎక్స్ వేదికగా విమర్శించారు. అయితే జూబ్లీ హిల్స్ ప్యాలెస్ నుండి, లేదంటే కమాండ్ కంట్రోల్ సెంటర్

మిగతా 2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరుకు సిద్ధమైన బీఆర్ఎస్

హామీలు నెరవేర్చలేదని ఇప్పటికే తీవ్ర విమర్శలు

420 హామీలంటూ కారు పార్టీ నాయకులు ఆరోపణలు

వినూత్న రీతిలో నిరసనలు, ధర్నాలకు దిగాలని కేటీఆర్ పిలుపు



తెలంగాణ బ్యూరో, జనవరి 29 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ మరోసారి పోరుకు సిద్ధమైంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఇప్పటికే తీవ్ర విమర్శలు చేస్తున్న గులాబీ పార్టీ నాయకులు, వివిధ పద్ధతుల్లో రోజుకో రకమైన

మిగతా 2 లో



## హుస్సేన్ సాగర్ ప్రమాద ఘటనపై బీసీ కమిషన్ సీరియస్

మూడురోజుల్లో నివేదిక ఇవ్వాలని సీపీకి లేఖ

హైదరాబాద్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): హుస్సేన్ సాగర్ బోటు ప్రమాద ఘటనపై తెలంగాణ బీసీ కమిషన్ సీరియస్ అయ్యింది. ఘటనపై మూడురోజుల్లోగా నివేదిక ఇవ్వాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కు లేఖ రాశారు. భరతమాతకు హారతి

మిగతా 2 లో



02

## పదవ తరగతి "ప్రభుత్వ" విద్యార్థులకు గుడ్ న్యూస్

సాయంత్రం వేళ స్నాక్స్ ఇవ్వాలని నిర్ణయం

ఈ మేరకు అన్ని జిల్లాల డీఈవోలకు ఉత్తర్వులు జారీ

పరీక్షల విధానంలో కీలక మార్పులు చేసిన సంగతి తెలిసిందే

# పంచాయతీ ఎన్నికలపై "ప్రభుత్వం" కసరత్తు

తెలంగాణ బ్యూరో, జనవరి 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలపై కసరత్తు చేస్తోంది. సమగ్ర కుల గణన కోసం ఏర్పాటు చేసిన డెడికేషన్ కమిషన్.. ఫిబ్రవరి 2లోపు నివేదిక అందించనుంది. ఆ రిపోర్టు వచ్చాక పంచాయతీ ఎన్నికలపై రేవంత్ సర్కార్ ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరిలోనే ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈమేరకు ఇవాళ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. డెడికేటెడ్ కమిషన్ నివేదిక వచ్చిన తర్వాత మంత్రివర్గ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క,ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారితోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రణాళిక విభాగం చేపట్టిన సమగ్ర సర్వేను విజయవంతంగా నిర్వహించారని ఈ మేరకు సీఎం రేవంత్.. ఉన్నతాధికారులను అభినందించారు. 2024 ఫిబ్రవరి 1న పంచాయితీల్లో సర్పంచుల పదవీకాలం పూర్తయింది. ప్రస్తుతం ప్రత్యేక అధికార పాలన కొనసాగుతోంది. ప్రభుత్వం రిజర్వేషన్లపై స్పష్టత ఇస్తే 15 రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.




## ఓట్ల ముందు ప్రకటనలు, తర్వాత విస్మరించడం బీఆర్ఎస్ నైజం

మొదటి పేజీ తరువాయి



ఇంటికి పది వేలు, 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీ బంధు, మైనారిటి బంధు పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునే చరిత్ర బీఆర్ఎస్ దని మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆత్మగౌరవ ఇండ్ల నిర్మాణ వ్యయాన్ని రూ. 5 నుంచి రూ.3 లక్షలకు తగ్గించి, ఇంట్లో కూర్చోని లబ్దిదారుల జాబితాను రెడి చేస్తే..ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టారని గుర్తు చేసారు. ప్రజల సమక్షంలో పథకాల అర్హులను ఎంపిక చేస్తుంటే తట్టుకోలేక అమాయకులను ఆత్మహత్యలు చేసుకునేలా ప్రోత్సహించి రాజకీయాలు చేస్తోంది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు మరుపులు.. అధికారం పోగానే అరుపులు అన్నట్లుగా కేటీఆర్ వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. 2023 జూన్, జూలై మాసాల్లో వేయాల్సిన రైతు బంధు నిధులను నవంబర్ లో ఎన్నికల రోజు వేసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తే ఎన్నికల కమిషన్ అడ్డు చెప్పిందని మంత్రి సీతక్క గుర్తు చేసారు. ఎక్కడ ఎన్నికలు జరిగితే అక్కడ హామీల వర్షం కురిపించి దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడుతో సహా ఎక్కడ ఉప ఎన్నికలు జరిగితే అక్కడే రైతు బంధు నిధులు విడుదల చేసిన ఘనత బీఆర్ ఎస్ కే దక్కుతుందని ఎద్దేవ చేసారు. నాట్ల ముందు కాకుండా ఓట్ల ముందు నిధులు విడుదల చేసినందుకే ప్రజలు బుద్ధి చెప్పారని మండిపడ్డారు. ప్రజలను ఓట్ల యంత్రాలుగా చూసినందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అధికారం దూరం కావడాన్ని జీర్ణించుకోలేక కేటీఆర్ నోరు పారేసుకుంటున్నారని సీతక్క మండిపడ్డారు. ఉచిత ఎరువులు, పంట బోనస్ హామీలను విస్మరించిదెవరని కేటీఆర్ ను మంత్రి సీతక్క ప్రశ్నించారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓడించినా ఆత్మపరిశీలన చేసుకోకుండా ఆత్మస్తుతి, పరనిందకు పరిమితం అయితే లాభం లేదన్నారు సీతక్క.

## ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు అంశంపై స్పష్టతనిచ్చిన సర్కార్

మొదటి పేజీ తరువాయి

వయస్సు పెంచే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో మీడియాతో ఇష్టాగోష్టిగా మంత్రి మాట్లాడారు. ఫిబ్రవరి 7న ఐటీకి సంబంధించిన భారీ ప్రకటన ఉండబోతోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. డ్రైపోర్టు లింక్ పరిష్కారమైందన్నారు. తెలంగాణలో రెండు డ్రైపోర్టులు వస్తాయన్నారు. దీనిపై తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాట్లాడారని మంత్రి తెలిపారు. టైర్ 2 సిటీల్లో పరిశ్రమలు, ఐటీ అభివృద్ధి చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు వెల్లడించారు. ఐటీకి సంబంధించి ఈస్ట్ సిటీని అభివృద్ధి చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. చర్లపల్లి వద్ద పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉన్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ఐటీ పాలసీని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కొత్త పాలసిని తీసుకొస్తామన్నారు. హైదరాబాద్ చుట్టూ ఐటీని అభివృద్ధి చేయబోతున్నట్లు వివరించారు. నాలుగేళ్లలో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ తీసుకొచ్చిన పెట్టుబడులకంటే ఈ ఏడాదిలోనే అధికంగా వచ్చాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. వీటిని గ్రౌండ్ చేయడంపై దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ చుట్టూ మాల్స్ తెచ్చే యోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. మంత్రులు ఎవరూ కూడా అలక, అసంతృప్తిలో లేరని ఆర్థిక పరిస్థితిపై అందరికీ అవగాహన ఉందన్నారు. అవినీతి ఆరోపణల్లో నిజం లేదన్నారు. కాగా ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారుల బృందం హాజరైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మనదేశంతోపాటు ప్రపంచంలోని పలు దిగ్గజ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. లక్ష కోట్లకుపైగా పెట్టుబడులు రాబట్టినట్లు సర్కారు చెబుతోంది. త్వరలోనే ఈ పెట్టుబడులు కార్యరూపంలోకి వస్తాయని పేర్కొంది.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరుకు సిద్ధమైన బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

నిరసనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు పూర్తవుతుందని కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు కూడా 420 వంటివే కావడం వల్ల వాటిని నెరవేర్చడం లేదని కారు పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు, ఆ పార్టీ శ్రేణులు వినూత్న రీతిలో నిరసనలు, ధర్నాలకు దిగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నేడు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పిస్తూ ఆయా చోట్ల గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు ఇవ్వనున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం రాయిలాగా ఉందని, ప్రజా సమస్యలపై ఎన్నిసార్లు తెలిపినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని అందుకే విగ్రహాలకు వినతి పత్రాలు ఇస్తున్నామని ఆ పార్టీ వెల్లడించింది. దీంతో అయినా కాంగ్రెస్ నాయకులకు, ఆ పార్టీకి కళ్ళు తెరుచుకోవాలని ఆశిస్తున్నామని తెలిపారు. కాగా గత సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్వీ కాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం హయాంలో తెలంగాణ ను దేశానికి దిక్సూచిలా తీర్చిదిద్దామని అన్నారు. వెయ్యికి పైగా గురుకులాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 5 మెడికల్ కాలేజీలను 33కు పెంచామని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని 420 హామీలతో గెలిచి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు హామీలు అమలు చేయలేదని ఆరోపించారు. అందుక నిరసనగా జనవరి 30న గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు ఇస్తామని అన్నారు. డూప్లికేట్ గాంధీలకు బుద్ధి వచ్చేలా చేయాలని ఆ మహాత్ముడిని కోరుతామని సెటైర్లు వేశారు.

## ఇస్రో వందో ప్రయోగం విజయవంతం


హైదరాబాద్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): ఇస్రో వందో ప్రయోగం విజయవంతంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో వందో రాకెట్ ప్రయోగం భారతదేశానికి ఒక గొప్ప విజయమని ప్రశంసించారు. జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్.. ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని తెలిపారు. ఎన్వీఎస్-02 ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ అని.. దీంతో మన సైంటిస్టుల ప్రతిభ అని పేర్కొన్నారు. దేశానికి గర్వకారణమైన రోజు ఇవాళ అని హరీశ్‌రావు ప్రశంసించారు. భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు (నావిగేషన్, ముఖ్యంగా నౌకాయానం) అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు.

## తెలంగాణలో మోగనున్న మరో ఎన్నికల నగారా

మొదటి పేజీ తరువాయి

షెడ్యూల్ ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఫిబ్రవరి 3న వీటికి సంబంధించిన నోటిఫికేషన్ రిలీజ్ కానుండగా ఫిబ్రవరి 27న పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు జరగనున్నది. ఎన్నికలు జరగనున్న జిల్లాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి రానున్నట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. కాగా నల్గొండ-ఖమ్మం- వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ, కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్- నిజామాబాద్ టీచర్ ఎమ్మెల్సీ, కరీంనగర్- మెదక్-ఆదిలాబాద్-నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల కోసం రాష్ట్రంలో తెలంగాణలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ మూడు స్థానాలకు బీజేపీ తమ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించగా అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. బీఆర్ఎస్ పోటీ విషయంలో ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.

షెడ్యూల్: నోటిఫికేషన్ విడుదల: 3 ఫిబ్రవరి 2025
నామినేషన్లకు చివరి గడువు: 10 ఫిబ్రవరి 2025



నామినేషన్ల పరిశీలన: 11 ఫిబ్రవరి 2025
నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు: 13 ఫిబ్రవరి 2025
పోలింగ్: 27 ఫిబ్రవరి 2025
పోలింగ్ జరిగే సమయం: ఉ.8 గంటల నుంచి సా.4 గంటల వరకు కౌంటింగ్: 3 మార్చి 2025

## పదవ తరగతి "ప్రభుత్వ" విద్యార్థులకు గుడ్ న్యూస్

హైదరాబాద్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): టెన్త్ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళ స్నాక్స్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని జిల్లాల డీఈవోలకు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి 2025, జనవరి 29న ఆదేశాలు జారీ చేశారు. 2025 ఫిబ్రవరి 1వ తేదీ నుంచి మార్చి 20 వరకు మొత్తం 38 వర్కింగ్ డేస్ స్నాక్స్ ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2025, మార్చి 21వ తేదీ నుంచి తెలంగాణలో పదవ తరగతి పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. పరీక్షలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్నాక్స్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకూ టెన్త్ పరీక్షలు నిర్వహించాలని విద్యా శాఖ నిర్ణయించిన విషయం తెలిసిందే. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపింది. మార్చి 21న ఫస్ట్ లాంగ్వేజ్, 22న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24న ఇంగ్లీష్, మార్చి 26న మ్యాథ్స్, మార్చి 28న ఫిజిక్స్, మార్చి 29న బయోలజీ, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్ ఎగ్జామ్ జరగనున్నాయి.పదో తరగతి పరీక్షల విధానంలో ప్రభుత్వం కీలక మార్పులు చేసిన సంగతి తెలిసిందే. ఇంటర్నల్ మార్కుల విధానంతో పాటు గ్రేడింగ్ విధానానికి స్వస్తి చెప్పింది. ఇక నుంచి వంద మార్కులకూ పరీక్షలు నిర్వహించనున్నది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ 2024-25 విద్యా సంవత్సరం నుంచే ఈ మార్పులు అమల్లోకి వస్తాయని ప్రకటించారు. రాష్ట్రంలో టెన్త్ క్లాసులో తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టులుండగా, సైన్స్‌లో మాత్రమే బయోలజీ, ఫిజిక్స్ రెండు వేర్వేరు



పరీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే, ఇప్పటివరకూ ఒక్కో సబ్జెక్టుకు వంద మార్కులు ఉండగా, దాంట్లో 80 మార్కులకు రాత పరీక్ష నిర్వహిస్తుండగా, 20 మార్కులు ఇంటర్నల్ మార్కులు ఉండేవి. ఈ విధానాన్ని ప్రభుత్వం ఎత్తేసింది. ఇక నుంచి వంద మార్కులకూ రాత పరీక్ష నిర్వహించనున్నట్టు ప్రకటించింది. రాష్ట్రంలో 2014 నుంచి పరీక్షల్లో సీసీఈ విధానం అమలు చేస్తున్నారు. దీంతో మూడు నెలలు, ఆరు నెలలు, వార్షిక పరీక్షల విధానం తొలగించి, ఫార్మటీవ్ అసెస్మెంట్-ఎఫ్ఏ, సమ్మేటీవ్ అసెస్ మెంట్-ఎస్ఏ విధానం అమలు చేస్తున్నారు. దీనికి అనుగుణంగానే 2015 నుంచి టెన్త్ పరీక్షల్లో ఇంటర్నల్ మార్కుల విధానం అమల్లోకి తీసుకొచ్చారు. దీని ప్రకారం ఏటా జరిగే నాలుగు ఎఫ్ఏల్లో వచ్చే మార్కుల ఆధారంగా 20 ఇంటర్నల్ మార్కులను టీచర్లు కేటాయించేవారు. రాత పరీక్ష ద్వారా 80 మార్కులు ఉండేవి. అయితే, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఇంటర్నల్ మార్కుల విధానానికి బ్రేక్ పడినట్టైంది.

## హుస్సేన్ సాగర్ ప్రమాద ఘటనపై బీసీ కమిషన్ సీరియస్

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమంలో భాగంగా హుస్సేన్ సాగర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు కాగా మరో యువకుడు గల్లంతయ్యాడు. క్షతగాత్రులలో ఒకరు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందగా మిగిలిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గల్లంతైన మరో యువకుడి మృతదేహాన్ని అధికారులు నిన్న సాయంత్రం వెలికితీశారు. దీనిపై బీసీ కమిషన్ హైదరాబాద్ సీపీ ని నివేదిక కోరుతూ లేఖ రాసింది. ఫిబ్రవరి 1న సాయంత్రం 5 గంటలలోపు పూర్తి సమాచారంతో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా గణతంత్ర దినోత్సవం రోజున నెక్లెస్ రోడ్డు లోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్ లో భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో భరతమాత మహా హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు బోట్లు దగ్ధం అయ్యాయి. ఇందులో ఎనిమిది మంది యువకులకు తీవ్ర గాయాలు అవ్వగా.. వీరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గణపతి అనే వ్యక్తి మృతి చెందాడు. అలాగే ఇదే ప్రమాదంలో అజయ్ అనే యువకుడు గల్లంతయ్యాడు.

గల్లంతైన యువకుడి మృతదేహాన్ని డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, ఫైర్ బృందాలు 48 గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి వెలికితీశాయి. ఈ ప్రమాదానికి గురైనా బాధితుల కుటుంబాలు కార్యక్రమం నిర్వహించిన భారతమాత ఫౌండేషన్ సభ్యులపై, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తమ కుటుంబాల పిల్లలు అన్యాయం అయ్యారని, ఘనటపై భారతమాత ఫౌండేషన్ సభ్యులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించి తమను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ ఘటనపై బీసీ కమిషన్ స్పందించి ప్రమాదంపై నివేదిక కోరింది.

## వరంగల్లో ఉగ్రవాదుల కదలికలు..?

మొదటి పేజీ తరువాయి

టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నాయని నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ మేరకు అతన్ని చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈనెల 25న శ్రీలంకకు వెళ్తుండగా ఇక్రియాను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, కొంతకాలంగా వరంగల్ శివనగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద నిందితుడు ఇక్రియా బిర్యానీ సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. అతనికి కొన్నేళ్లుగా పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

## మేయర్‌పై అవిశ్వాస తీర్మానం సాధ్యమయ్యే అంశం కాదు

హైదరాబాద్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): జీహెచ్ఎంసీ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం టెక్నికల్‌గా సాధ్యమయ్యే అంశం కాదని దాన్ని పట్టించుకోవద్దని కాంగ్రెస్ కార్పొరేటర్లకు మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు సూచించారు. కౌన్సిల్ సమావేశం, మేయర్‌పై బీఆర్ఎస్ అవిశ్వాస తీర్మానం పెట్టాలని యోచిస్తోన్నట్లు ప్రచారం జరుగుతోన్న నేపథ్యంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు, మేయర్ విజయలక్ష్మితో బుధవారం హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి శ్రీధర్ బాబు మినిస్టర్ క్వార్టర్స్‌లో భేటీ అయ్యారు. 2025, జనవరి 30న జరగనున్న కౌన్సిల్ మీటింగ్‌లో అనుసరించాల్సిన వ్యూహాలు, బీఆర్ఎస్ కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం అంశాన్ని తీసుకొస్తే ఎలా ఎదుర్కోవాలన్న అంశంపై చర్చించారు. కౌన్సిల్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై కార్పొరేటర్లకు మంత్రులు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రేటర్‌లో జరిగిన అభివృద్ధి, కేటాయించిన నిధుల అంశాలపై కౌన్సిల్‌లో చర్చించాలని కార్పొరేటర్లకు సూచించారు. కౌన్సిల్‌లో కాంగ్రెస్ కార్పొరేటర్లు అంతా ఏకతాటిపై ఉండి ప్రతి పక్షాలకు కౌంటర్లు ఇవ్వాలని చెప్పారు. నేడు కౌన్సిల్ భేటీ ప్రారంభానికి ముందు ఉదయం 8 గంటలకు మినిస్టర్ క్వార్టర్స్‌లోని మంత్రి పొన్నం ఇంట్లో గ్రేటర్ పరిధిలోని కాంగ్రెస్ కార్పొరేటర్లతో మరోసారి భేటీ కానున్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, గ్రేటర్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణనపై మూఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని అన్నారు. రాష్ట్రంలో పూర్తి చేసిన కుల గణన పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేపై ప్రశంసలు అందుతున్నాయన్నారు. సర్వే విజయవంతంగా చేపట్టిన అధికారులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. కాగా సర్వేకు సంబంధించిన ముసాయిదా సిద్ధమయిందని ఒకటి రెండు రోజుల్లో సమర్పిస్తామని అధికారులు వివరించారు. పూర్తి నివేదికను ఫిబ్రవరి 2వ తేదీ లోగా కేబినెట్ సబ్ కమిటీకి అందజేస్తామని సీఎంకు వివరించారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ తలపెట్టిన రైతు మహా ధర్నాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం గాంధీ భవన్ వద్ద కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ నల్లగొండలో బీఆర్ఎస్ నిర్వహించిన మహా ధర్నా అట్టర్ ప్లాఫ్ అయ్యిందని విమర్శించారు. నల్లగొండలో బీఆర్ఎస్ మీటింగ్‌కు రైతులు, ప్రజలు నుంచి కనీస స్పందన రాలేదన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ నల్లగొండ జిల్లాను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టులను బీఆర్ఎస్ పడావు పెట్టిందని నల్లగొండ జిల్లా వరప్రదాయిని ఎస్ఎల్బీసీ 70 శాతం పనులు పూర్తి అయిన కూడా మిగిలిన పనులను బీఆర్ఎస్ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 300 ఎకరాల్లో నల్లగొండ జిల్లాలో మహాత్మ గాంధీ యూనివర్శిటీని తాను ఏర్పాటు చేయించానని తెలిపారు. పదేళ్ల పాలనలో ఏనాడు మహాత్మ గాంధీ యూనివర్శిటీని చూడని కేటీఆర్ కు అధికారం పోయాక గుర్తు వచ్చిందని విమర్శించారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి కోసం నల్లగొండలో ఐటీ టవర్ ఓపెన్ చేశారని ఆరోపించారు. అమెరికా నుంచి వచ్చి డైరెక్ట్ ఎమ్మెల్యే అయిన కేటీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన తనను విమర్శిస్తున్నాడని ఫైర్ అయ్యారు. తండ్రి చాటు కొడుకుగా కేటీఆర్, అల్లుడిగా హరీష్ రావు రాజకీయాల్లోకి వచ్చారని విమర్శించారు. కేటీఆర్, హరీష్ రావులు నా కాలి గోటికి సరిపోరని వాళ్లిద్దరికి తనను విమర్శించే స్థాయి లేదన్నారు మంత్రి కోమటిరెడ్డి. మూసీ ప్రక్షాళనను బీజేపీ ఎందుకు అడ్డుకుంటోందని ప్రశ్నించారు. అలాగే ప్రజా యుద్ధనౌక గద్దర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. గద్దర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన వ్యక్తి అని గుర్తు చేశారు.

## ప్రజాపాలన మాటలకే పరిమితమైంది

మొదటి పేజీ తరువాయి

నుండి కొనసాగుతున్న కాంగ్రెస్ మార్కు ప్రజా పాలన అని సెటైర్లు వేశారు. పోలీసు పహారా మధ్య గ్రామ సభలు, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ప్రభుత్వ నిర్ణయాలు ప్రజా పాలన అంటివి సీఎం క్యాంపు ఆఫీసులో ప్రజా దర్బార్ అంటివి, ప్రతి రోజూ ప్రజలను కలుస్త అంటివి ఏడాది కాలంగా ముఖం చాటేస్తివని దుయ్యబట్టారు. సీఎం, మంత్రుల పేషీలు, అన్ని శాఖలు, విభాగాలు ఒకే దగ్గర ఉండేలా, సువిశాలమైన అంబేద్కర్ సచివాలయం ఉండగా దాన్ని కాదని మంత్రులు, అధికారులను నీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ కు, కమాండ్ కంట్రోల్ సెంటర్ కు పదే పదే పరుగులు పెట్టిస్తున్నావని విమర్శించారు. తెలంగాణ సీఎం అధికార నివాసం మీ దర్పానికి సరిపోదని, జూబ్లీ హిల్స్ ప్యాలెస్ లో ఉంటున్నావని మంత్రులు, అధికారులను ప్యాలెస్ కు పిలిపించుకొని, అహంభావం ప్రదర్శిస్తున్నావని ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటే? అని హరీష్ రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో తదుపరి సీఎంగా పదవీ ప్రమాణాస్వీకారం వేళ ప్రగతి భవన్ గడీల పాలన బద్ధలు కొట్టి ప్రజాపాలన సాగిస్తామని కేసీఆర్ మాదిరిగా సీఎం ప్రజలను కలవకుండా అధికార నివాసానికే పరిమితమవ్వకుండా ప్రజలకు తాను అందుబాటులో ఉంటానని ప్రజా భవన్ లో ప్రజలను తరుచు కలుస్తానని చెప్పిన మాటలను హరీష్ రావు తన ట్వీట్ ద్వారా ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలకు ఆచరణలో జరుగుతున్న పాలనకు పొంతన లేదని హరీష్ రావు మండిపడ్డారు. హరీష్ రావు ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ఎన్నికల హామీల దాటవేత రైతు రుణమాఫీ లెక్కలపైన, రైతు భరోసా, విదేశీ పెట్టబడులు సహా ఏడాది పాలనలో తీసుకున్న నిర్ణయాలు ప్రభుత్వ వైఫల్యాలపై తరుచు ప్రశ్నాస్త్రాలు సంధిస్తునే ఉన్నారు.




తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఏడాది ముందే ముగిసిన చరిత్ర

నక్సల్ ఉద్యమం చివరి దశకు చేరుకుంది. 2026 మార్చి నాటికి వారి కథ ముగించేస్తాం" ఈ మధ్య కాలంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఇవి. కానీ జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అంతకంటే ముందే మావోయిస్టు ఉద్యమాన్ని అణిచేసే పనిలో కేంద్ర బలగాలు ఉన్నట్టు కనిపిస్తోంది. కొత్త ఏడాది వచ్చి 20 రోజులు పూర్తికాకముందే రెండు ఎన్‌కౌంటర్లలో 40 మంది మావోయిస్టులు మృత్యువాత పడ్డారు. తాజాగా జరిగిన ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో 16 మంది చనిపోయారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి, గుడ్డా లాంటి వాళ్ళు ఉన్నారు. ఇది మావోయిస్టులకు చావు దెబ్బగా చెప్పవచ్చు.కోబ్రా, అఖీఖఈ దళాలతో పాటు లొంగిపోయిన మాజీ నక్సలైట్స్‌కు శిక్షణనిచ్చి మావోయిస్టులపైకి ప్రయోగించడం భద్రతా దళాలకు ప్లస్ అయింది. దండకారణ్యంలోని అణువణువు తెలిసిన ఈ మాజీ నక్సలైట్లను ముందు పెట్టి భద్రత దళాలు వేట కొనసాగిస్తున్నాయి. దాదాపు 1000 మంది సైనికులు పన్నిన పద్మవ్యూహంలో 60 మంది మావోయిస్టులు చిక్కుకుపోయినట్టు సమాచారం. ఎటువైపు తప్పించుకోకుండా వారికున్న అన్ని దారులు మూసేయడంతో నక్సలిజం చిక్కుకుపోతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్పుడు బలంగా ఉన్న మావోయిస్టులు ఇప్పుడు తుడిచిపెట్టుకుపోయారు. ఇక్కడ వారు చేసిన చివరి అతి పెద్ద ఆపరేషన్ అరకు ఎమ్మెల్యే కిడారు సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమా హత్యలే. ఇది జరిగి 7 ఏళ్లు దాటిపోయింది. ఆ ఘటన తర్వాత ఉత్తరాంధ్రలో పోలీసుల ఎదురుదాడి ఎక్కువ అవ్వడంతో యాఃలో మావోయిస్టులు ఖాళీ అయిపోయారు. ఆ హత్యలకు సూత్రధారి చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. ఒకప్పుడు కొన్ని ప్రాంతాల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టులు ఇప్పుడు నాయకులు లేక అల్లాడుతున్నారు. ఖీఐ, అజాద్ లాంటి వాళ్లు చనిపోయారు. గణపతి ఏమయ్యాడో తెలియదు. హిడ్మా అజ్ఞాతంలో ఉన్నాడు. మిగిలిన నాయకుల్లో కొందరు వృద్ధాప్యంతోనూ, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో మావోయిస్టులకి దిశానిర్దేశం చేసేవారు కరవయ్యారు. ప్రజల మద్దతు కోల్పోవడం. ఒకప్పుడు మావోయిస్టు ఉద్యమానికి పీడిత గ్రామాల మద్దతు ఉండేది. కాని ఇటీవల కాలంలో ప్రజలకు చట్టాలపై అవగాహన పెరగడం, ఎక్కడ ఏం జరిగినా ప్రభుత్వంలోని పెద్దల వరకు ఆ సమస్యను తీసుకెళ్లే అవకాశం ఉండడంతో అన్నలపై ఆధారపడాల్సిన అవసరం మారుమూల గ్రామాలకు కూడా లేకుండా పోయింది. దిశ లేని ప్రయాణం60 ఏళ్ల మావోయిస్టు ఉద్యమం చెప్పుకోవడానికి ఒకటి రెండు విజయాలు మినహా సాధించిందేమీ లేదనే అభిప్రాయం సామాన్యుల్లోకి వెళ్లిపోయింది. నేపాల్ లాంటి దేశాల్లో సైతం చివరికి తుపాకీ విడిచిపెట్టి ఓటింగ్ ద్వారా అధికారంలోకి రాగలిగారు వామపక్ష అతివాదులు. చాలా దేశాల్లో ఇదే పరిస్థితి ఉంది. మన దేశంలో మాత్రం మావోయిస్టు ఉద్యమానికి ఎండ్ పాయింట్ ఏంటి అన్నది వాళ్ల నాయకులే స్పష్టత ఇవ్వలేని పరిస్థితి ఉంది. పోలీసులు మావోయిస్టుల మధ్య జరుగుతున్న 60 ఏళ్ల రక్తపాతానికి అంతిమ అధ్యాయం ఏంటనేది ఎవరూ చెప్పలేరు. ఆగిపోయిన రిక్రూట్మెంట్లుఒకప్పుడు మావోయిస్టులు ఉన్నత విద్యాసంస్థల్లో చదివి నిరుద్యోగం, ప్రజా సమస్యల పట్ల ఆవేశం ఉన్న వారిని గుర్తించి తమ ఉద్యమంలోకి ఆహ్వానం పలికేవారు. కానీ ఇప్పుడు గ్లోబలైజేషన్ పుణ్యమా అంటూ ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా ఏదో ఒక రంగంలో ఉపాధి పొందే ఛాన్సెస్ ఎక్కువగానే ఉన్నాయి. దానికి తోడు సంప్రదాయ కోర్సుల స్థానంలో ఇంటర్మీడియట్ నుంచే ఎంసెట్ అని ఐఐటీ అని స్టూడెంట్స్‌కి చదువు తప్ప మరో అంశం మీద దృష్టి పెట్టేంత టైం దొరకడం లేదు. పోటీ ప్రపంచంలో పరిగెట్టడం మినహా అతివాద ఉద్యమంలోకి అడుగుపెట్టే అంత టైం లేదు. దానితో బాగా చదువుకున్న విద్యావంతులు మావోయిస్టుల్లోకి రిక్రూట్ కావడం లేదు వేటాడేస్తున్న భద్రతా దళాలుఒకప్పుడు ఏదైనా ఎన్కౌంటర్ జరిగితే దాని మీద వంద ఎంక్వయిరీలు, ప్రజాసంఘాల పోరాటాలను పోలీసులు ఎదుర్కోవాల్సి వచ్చేది. అది ఎదురు కాలుల్లో భాగంగా జరిగిందని వారి నుంచి వివరణ వచ్చేది. రాజకీయ పార్టీలు కూడా వాటిపై స్పందించడానికి పెద్దగా ఇష్టపడేవి కావు. కానీ ప్రస్తుతం మావోయిస్టులపై జీరో టోలరెన్స్‌తో ఉన్నామని లొంగిపోవడం లేదాచచ్చిపోవడం తప్ప మరొక ఆప్షన్ లేదని కేంద్ర హోంమంత్రి స్థాయిలో డైరెక్ట్‌గా చెప్పేస్తున్నారు. అందుకే భద్రతా దళాలు మరింత వేగంగా చొచ్చుకుపోతున్నాయి. పెరిగిన సాంకేతిక సహాయంపోలీసులు, భద్రతా దళాలకు గతంలో ఎన్నడూ లేనంత సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. ఇన్‌ఫ్రారెడ్, నైట్ విజన్ కెమెరాలు, డ్రోన్ల వినియోగం కేంద్ర బలగాలకు బాగా ఉపయోగపడుతున్నాయి. ముఖ్యంగా డ్రోన్ల సహాయంతో దట్టమైన అడవుల్లోనూ మావోయిస్టుల కోసం జల్లెడ పట్టేస్తున్నారు. మావోయిస్టులు మాత్రం ఇంకా చాలావరకు సంప్రదాయ ఆయుధాలతో పోరాడుతున్నారు. దీంతో భద్రతా దళాలదేపై చేయి అవుతోంది. అర్బన్ ఏరియా నుంచి కరువైన మద్దతు ఒకప్పుడు మావోయిస్టులకు అర్బన్ ఏరియాల్లో సైతం షెల్టర్స్ ఉండేవి. అలాంటి వాటిని ఉపయోగించుకునే గతంలో ఐపీఎస్ వ్యాస్, ఉమేష్ చంద్ర లాంటి ఆఫీసర్లను హత్య చేశారు నక్సలైట్లు. కానీ రాను రాను అర్బన్ ఏరియాల్లో మావోయిస్టులకు మద్దతు కరవైంది. షెల్టర్స్ మొత్తం పోలీస్ నిఘాలోకి వచ్చేశాయి. దానితో ఉన్న కొద్దిమంది నక్సలైట్లు రిమోట్ ఏరియాలకే పరిమితం అయిపోయారు. అలాంటివారిని వివిధ శాఖల భద్రత దళాలు సంయుక్తంగా వేటాడుతున్నాయి. ఇవన్నీ చూస్తుంటే అమిత్ షా చెప్పినట్టు మావోయిస్టు సాయుధ ఉద్యమం క్లైమాక్స్‌కు చేరినట్టే కనిపిస్తోంది.

# మేయర్ అధ్యక్షతన బల్దియా సర్వసభ్య సమావేశం

**- మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ కు కౌన్సిల్ సంతాపం**
**- 23 ఎజెండా అంశాలు రూ. 65.8 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం**
**- ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన కడియం కావ్య**
**- పేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా అమలుకు తీర్మానం**



వరంగల్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఇటీవల మరణించిన మాజీ ప్రధాని స్వర్గీయ డా. మన్మోహన్ సింగ్ కు కౌన్సిల్ సంతాపం తెలిపి 2 ని౦.లు మౌనం పాటించింది. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశం 23 ఎజెండా అంశాలు రూ. 65.8 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. అనంతరం వరంగల్ లోక్ సభ సభ్యురాలు డా.కడియం కావ్య బల్దియా ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా కమిషనర్ ప్రమాణ స్వీకారం చేయించారు. బల్దియా పరిధి లోని పేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా అమలుకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సందర్భం గా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ మాట్లాడుతూ వరంగల్ మహా నగర సమగ్రాభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిధుల వరాల జల్లు కురిపించారని అన్నారు. రూ. 6100 కోట్ల రూపాయలు మంజూరు చేయడం వరంగల్ నగర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన న్నారు. బల్దియా లో గతంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 187 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు. కౌన్సిల్ సమావేశంలో ప్రతి కార్పొరేటర్ తమ సమస్యలు తెలిపే విధంగా అవకాశం కల్పించామని, వారి డివిజన్ కు చెందిన సమస్యలు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఇటీవల ప్రతి డివిజన్ కు అభివృద్ధి కొరకు రూ.30 లక్షల లు పార్టీలకతీతంగా అన్ని డివిజన్ లకు కేటాయించడం జరిగిందని, అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, అదేవిధంగా ప్రతి డివిజన్ కు నిధుల లభ్యతను బట్టి అభివృద్ధి నిమిత్తం నిధులు మంజూరు చేయాలని మేయర్ ను కోరడం జరిగింద న్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంతో సమానంగా వరంగల్ మహా నగర సమగ్రాభివృద్ధి కోసం గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం, ఏ మంత్రి చేయని విధంగా కనివిని ఎరుగని రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నవంబర్ 19న వరంగల్ మహానగరం పై నిధుల వరద పారించారని వరంగల్ నగరాభివృద్ధికి సుమారు రూ .6100 కోట్లు మంజూరు చేయడం వరంగల్ నగర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలని అన్నారు. వరంగల్ నగరాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దుటకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఎస్.టి.పి అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం ఏర్పాటు చేయుటకు రూ. 4100 కోట్ల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. ఉత్తర తెలంగాణలో వ్యాపార వాణిజ్య కేంద్రంగా బాసిల్లుతున్న వరంగల్ మహానగరం



నుండి విమాన రవాణా సేవల పునరుద్ధరణకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూసేకరణ కోసం రూ. 205 కోట్ల నిధులు కేటాయించడం హర్షణీయం. రానున్న రోజుల్లో వరంగల్ నగరానికి కార్పొరేట్ సంస్థలు, ఐటీ దిగ్గజాలు, పారిశ్రామికవేత్తలు వరంగల్ వైపు చూసే పరిస్థితి ఆసన్నమైందని తెలిపారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధి కోసం అడగగానే నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గౌరవ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ఈ సందర్భంగా వరంగల్ నగర ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. 2019 సం. నుండి పెండింగ్ లో ఉన్న రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని. ఈ నిధులతో ఒప్పంద ఉద్యోగ కార్మికుల జీతభత్యాలు, విద్యుత్ బిల్లులు, ఈ.ఎస్.ఐ, ఈ.పి.సి, బకాయిలు చెల్లించేందుకు మార్గం సుగమమైందని అన్నారు. నగరంలోని 66 డివిజన్ లలో నిధులు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డివిజన్లలో అత్యవసర అభివృద్ధి పనుల నిమిత్తం ప్రతి డివిజన్ కు రూ. 30 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. న్యూఢిల్లీలో గత నవంబర్ 23వ తేదీన జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశానికి హాజరై నగరానికి వరద నీటి కాలువలు భూగర్భ, సరస్సులు నీటి వనరుల పునరుద్ధరణ, నీటి సరఫరా వంటి సమగ్ర అభివృద్ధికి అదనంగా 5 వేల కోట్ల రూపాయలు, బయోమైనింగ్ ప్లాంట్లను స్థాపించుటకు 50 కోట్ల రూపాయలు, స్వచ్ఛభారత్ మిషన్ ఫండ్ కింద 100 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరడం జరిగిందని తెలిపారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 18-25 వ తేదీ వరకు గౌరవ కార్పొరేటర్లకు, బల్దియా ఉద్యోగులకు, మీడియా ప్రతినిధులకు, కాంట్రాక్టర్లకు క్రికెట్ పోటీలతో పాటు ఇండోర్ గేమ్స్ బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్ తదితర క్రీడలలో గౌరవ మహిళా కార్పొరేటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా క్రీడలలో గెలుపొందిన విజేతలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలసి పురస్కా రాలు ప్రధానం చేయడం జరిగిందని చెప్పారు. హనుమకొండ, వరంగల్ నగరాల్లో మండల, జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలను విజయవంతంగా నిర్వహించుటకు గాను బల్దియా ఆధ్వర్యంలో హనుమకొండ జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో, వరంగల్ ఓసిటి స్టేడియంలో మరమ్మతులు, క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లు, పారిశుద్ధ్యం, లైటింగ్ తదితర పనులతో పాటు క్రీడాకారులకు స్నాక్స్ అందించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ అజాం జాహిమిల్ భవన నిర్మాణ అంశంపై తీసుకున్న చర్యలపై అధికారులు వివరణ ఇవ్వాలని కోరగా, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే వివరణ ఇస్తూ అక్రమ నిర్మాణం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, భవన నిర్మాణ అనుమతులను రద్దు చేస్తూ నోటీసులు జారీ చేయగా వారు కోర్టుకు ఆశ్రయించగా, ప్రస్తుతం ఈ సమస్య కోర్టు పరిధిలో ఉందన్నారు. ఈ అంశంపై రెవిన్యూ శాఖ వారి కూడా సహకారం కావాలని కమిషనర్ కోరారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అన్ని డివిజన్లకు డివిజన్‌కు 30 లక్షలు కేటాయించడం వల్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రతి డివిజన్ కు మరో 30 లక్షలు చొప్పున, అదేవిధంగా ప్రతి మూడు నెలలకోసారి ప్రతి డివిజన్ కు అత్యవసర పనుల నిమిత్తం 5 లక్షల రూపాయలు కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సభ్యులు కౌన్సిల్ సమయం వృధా చేయకుండా తమ తమ డివిజన్ల అభివృద్ధి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో తన నియోజకవర్గానికి సంబంధించిన 31 గ్రామాలు విలీనమైనందున ఆయా గ్రామాల నిరుపేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించుటకు గాను కౌన్సిల్ ద్వారా ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని కోరారు. పలువురు కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించిన అనధికారిక నిర్మాణాలు, దోమల నివారణ వీధి దీపాలు సరిగా వెలగక పోవడం కుక్కల బెడద తదితర సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా సంబంధిత విభాగాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మేయర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పోచం పెల్లి శ్రీనివాస్ రెడ్డి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే డిప్యూటీ మేయర్ రిజ్వాన మసూద్ షమీం కార్పొరేట్లతో పాటు బల్దియా కు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి

**- సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు అనువైన భూములు గుర్తించాలి**
**- వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా చర్యలు చేపట్టాలి**
**- ప్రజలకు అవసరమైన మొక్కలను నాటాలి**
**- జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 29 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ వోలు మరియు సంబంధిత అధికారులతో సంక్షేమ పథకాల అమలు, పీఎం కూసుమ్ పథకం, వేసవిలో నీటి కొరత రాకుండా తీసుకోవాల్సిన చర్యలు మరియు ప్లాంటేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల దరఖాస్తుల ఆన్లైన్ లో ఇంకా నమోదు పూర్తి కానటువంటి గ్రామాల దరఖాస్తులను రేపు ఉదయంలోగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. చర్ల 23, దుమ్ముగూడెం 23, అశ్వాపురం 3, మణుగూరులో 7 మరియు బూర్గంపాడులో 1 దరఖాస్తులు ఆన్లైన్ చేయవలసి ఉందని వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో కొత్తగా వచ్చిన 3403 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉపాధి హామీ పథకంలో 20 రోజుల పని దినాల కంటే



ఎక్కువ ఉన్నవారిని గుర్తించాలన్నారు. ఈ దరఖాస్తులను ఈనెల 31 తారీకు లోపు పరిశీలించి నివేదిక అందించాలని ఆదేశించారు. అదేవిధంగా తప్పుగా బ్యాంక్ అకౌంట్ లో నమోదైనటువంటి 29 దరఖాస్తులను వెంటనే సరైన బ్యాంక్ అకౌంట్ నెంబర్లను నమోదు చేయాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డులకు గ్రామ సభలు మరియు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఆ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా అర్హులకు డిజిటల్ రేషన్ కార్డ్ మంజూరు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క దరఖాస్తును క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పీఎం కూసుమ్ పథకం అమలులో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రతి మండలంలో సబ్ స్టేషన్ వివరాలను తాసిల్దారులకు తెలియజేయడం ద్వారా వారు ఆ సబ్ స్టేషన్ కు 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను గుర్తించాలి. పీఎం కూసుమ్ పథకం క్రింద సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందని, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ స్థాపన చేయడం వలన 90 శాతం సబ్సిడీ వస్తుందని కలెక్టర్ తెలిపారు. 3 కోట్ల పెట్టుబడిలో 90 శాతం రాయితీ వస్తుందని తెలిపారు. సోలార్ ప్లాంట్ నిర్వహణ ద్వారా సంవత్సరానికి 50 లక్షల ఆదాయం మహిళా సమాఖ్య కు వస్తుందని తెలిపారు. ఏపీవోలు ఆసక్తి గల మహిళా సమాఖ్య సంఘాలను గుర్తించాలని తెలిపారు. ప్రతి మండలంలో ఒక సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పవర్ ప్లాంట్ స్థాపనకు మన జిల్లాకు 150 ఎకరాల లక్ష్యం ఇచ్చిందని తెలిపారు. వేసవిలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పంచాయతీ అధికారులు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి లభ్యత, నీటి సరఫరా లో సమస్యలను గుర్తించి పది రోజుల్లోగా సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. గుత్తి కోయిల ఆవాసాలను, గిరిజన గూడెం లను ప్రత్యేకంగా గుర్తించడం ద్వారా వారికి త్రాగునీటి కొరత రాకుండా సోలార్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. హరితహారంలో నాటే మొక్కలు ప్లాంటేషన్ లక్ష్యాలు మరియు సాధించిన ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా కలెక్టర్ క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగపడేటటువంటి మొక్కల ప్లాంటేషన్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్ప, ముష్టి గింజలు, తంగేడు, మునగ, సుబాబులు, సిస్సు ,టకోమో మరియు మందారం తదితర మొక్కలను నాటడం ద్వారా గిరిజనులకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్లాంటేషన్ లో ఎదిగిన మొక్కలను వెంటనే అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో నాటాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పిడి హౌసింగ్ శంకర్, జీఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య, ఎల్ డి ఎం రామిరెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి,సెర్ప్ పిడి నీలేష్, అడిషనల్ డిఆర్డిఓ రవి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గర్జన సభను జయప్రదం చేయండి

**- ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్**

సూర్యాపేట, జనవరి 29 (తీన్మార్ న్యూస్): ఫిబ్రవరి 2న వరంగల్ లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే బిసి గర్జన సభను జయప్రదం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసి ఎంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో బుధవారం ఆయన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం పై ఉన్న బీసీలు రాజకీయ, ఆర్థిక, విద్యాపరంగా, సిని రంగంలో బీసీలు అణచివేతకు గురవుతున్నారని తక్కువ శాతం అగ్ర కులాలు పెత్తనం చెలాయిస్తూ బీసీ ఓట్లను పావులుగా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిన కానీ



వెనుకబడిన వర్గాల జీవితంలో మార్పు లేదని అగ్రకుల పేద విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యుసి రిజర్వేషన్ ను వర్తింపజేయడం వలన బీసీ విద్యార్థులు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం లో రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చిందని పూర్తిస్థాయిలో ఏ ఒక్క హామీను కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు. బీసీ ప్రధాని ఉండి కూడా బీసీలకు న్యాయం జరగడం లేదని వాపోయారు. బీసీలను ద్రోహం చేస్తున్న పార్టీల వైఖరిని ఎండగట్టి బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా చైతన్యం తీసుకొస్తామని చెప్పారు. బీసీ మహా గర్జనకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ మేధావులు, బీసీ సంఘాల నాయకులు హాజరవుతున్నారని పార్టీలకతీతంగా బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగస్వామి, చాంద్ పాషా, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య యాదవ్, గండమల్ల వెంకన్న, మామిడి శోభన్, జానకీరాములు, వల్లాల బుచ్చయ్య, సుమన్, విజయ్, కోటేష్, బూర కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి

- పురుషోత్తం నారగౌని
- తెలంగాణ మీడియా పాలసీ ప్రకటించాలి
- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక



జనగామ, జనవరి 29 (తీన్మార్ న్యూస్): రాష్ట్రావిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన చిన్న పత్రికలు (స్థానిక పత్రికల) సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యకతన బుధవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలోనూ అలాగే ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తున్న చిన్న పత్రికల పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు. గత ప్రభుత్వం ఎన్నో ప్రమాణాలు చేసిన ప్పటికీ ఒక్కటి అమలుకు నోచుకోలేదని వందలాది చిన్న పత్రికలు ఎమ్పనెల్మెంట్ లేక ప్రభుత్వ ప్రకటనలు రాకపోవడంతో ఆయా పత్రికల యాజమాన్యాలు దుర్భర పరిస్థితి ఎరుకొంటున్నాయని వీటి గురించి అన్నీ విషయాలు స్పష్టంగా తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే వీటిని ఆదుకొని తెలంగాణ అస్తిత్వాన్ని నిలబెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే పట్టించుకుని,ఆర్థిక సహాయ ప్యాకేజీలను ప్రకటించాలని ఆయన కోరారు. అలాగే తెలంగాణ మీడియా పాలిసినీ ప్రకటిండం, తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఇంకా, తెలంగాణ భూమి పుత్రులైన పాత్రికేయులకు మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు తమ జీవితాన్ని పత్రికా రంగానికి అంకితం చేసి, ప్రజల గొంతుకగా నిలుస్తున్నారన్నారు. అలాగే జర్నలిస్టు స్కీమ్‌లలో యూనియన్ల పాత్రను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టి. ఎస్. జె. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టుల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమ య్యాని అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చూట్టామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రావుల నరేష్ పాల్గొన్నారు జనగామ జిల్లా కమిటీ : గౌరవ సలహాదారుడిగా చీల కిరణ్ కుమార్, గౌరవ అధ్యక్షుడిగా ఎం.శివకుమా ర్, జిల్లా అధ్యక్షుడిగా ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారిగా కొన్నే ఉపేందర్, ఉపాధ్యక్షులుగా గంగిశెట్టి మహేష్ కుమార్, గుడికందుల కృష్ణ, చిటుకుల ఆంజనేయులు, వల్లాల మధు, సహాయ కార్యదర్శులుగా జీ.ప్రవీణ్ కుమార్, పీ.రాజు, గోవర్ధన్, సాగర్, కార్యవర్గ సభ్యులుగా చెల్లోజు నవీన్ చారి, పోచంపల్లి రజిత శ్రీనివాస్, గన్ను కార్తిక్, చిటుకుల అశోక్, ఓంకార్, సల్ల రవీందర్, ఎండి అఫ్రోస్, రమేష్ యాదవ్, మహిపాల్, తుంగ కౌశిక్ తదితరులు ఎన్నికయ్యారు.

# వేగంకన్నా ప్రాణం మిన్న

- ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



హనుమకొండ జిల్లా, జనవరి 29 (తీన్మార్ న్యూస్): వేగంకన్నా ప్రాణం మిన్న అనే విషయాన్ని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని, తనపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. చిన్న చిన్న నిర్లక్ష్యమైన తప్పిదాల కారణంగా ప్రతి ఏటా ఎన్నో కుటుంబాలు రోడ్డు ప్రమాదాల కారణంగా విలువైన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ వాలంటీర్లకు, స్వయం సహాయక సంఘాలకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ఒక్కరోజు అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ సమావేశా మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతంతో పాటు గ్రామీణ ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలు అవగాహన లోపం వలన తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవించడం జరుగుతుందని వాటిని నివారించేందుకు గాను నెహ్రు యువక కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ట్రాన్స్పోర్ట్ మరియు వరంగల్ పోలీస్ కమిషనర్ సహకారంతో ఈ నెల 17 నుండి 31 జనవరి వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహింపబడుతున్నాయని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో యువతతో పాటు స్వచ్ఛంద సంస్థలు, మహిళా స్వయం సహాయక సంఘాలుకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించిన వారమవుతావని తద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని ఆమె అన్నారు. నగరవాసులే కాకుండా ప్రతిరోజు గ్రామీణ ప్రాంతం నుండి వివిధ వాహనాల ద్వారా ప్రయాణించడం జరుగుతుందని ట్రాఫిక్ నిబంధనలు పాటు హెల్మెట్ ధరించడం, సేవించి వాహనాలు నడపడం, కారు నడిపేటప్పుడు సీటు బెల్ట్ ధరించడం. భారీ వాహనాలు నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు పార్కింగ్ చేయడం మొదలు తప్పిదాల వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవించడం జరుగుతుందని ఆమె తెలిపారు. 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ ల్కెసెన్స్ పొంది ఉండాలని మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని అన్నారు. ముందుగు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని ఆమె తెలిపారు. అదేవిధంగా ఆపదమిత్ర కార్యక్రమంలో భాగంగా యువ వాలంటీర్లను నియమించి ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించు ప్రమాదాలను నివారించేందుకు, అత్యవసర పరిస్థితిలో యువ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి కలెక్టర్ కార్యాలయం నుండి అదాలత్ వరకు నిర్వహించే అవగాహన ర్యాలీని ప్రారంభించారు. నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా పరిధిలోని గ్రామీణ వాలంటీర్లకు. స్వయం సహాయక సంఘాలకు శిక్షణ ఇవ్వడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు దోహదపడగలరని అభిలాషించారు. ఈ సమావేశంలో ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పుప్పాల శ్రీనివాస్,ట్రాఫిక్ ఏసిపి ముప్పాల శ్రీనివాస్ ఏపీడి సుధీర్ జిల్లాట్రెజరీ అధికారి శ్రీనివాసరావు, సిఐ సీతారెడ్డి, నేషనల్ యూత్ అవార్డు గ్రహీత ఆకలపల్లి మధు జేడీఎం శ్రీనివాస్ ఎస్సై రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కొంకని వానిపల్లిలో అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



ఆత్మకూర్ జనవరి 29 తీన్మార్ న్యూస్:- అమరచింత మండలంలోని కొంకనివాని పల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని ఏఐవైఎఫ్ సిపిఐ నాయకులు కుతుబ్ అంజి ఆరోపిం చారు. బుధవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం మూడు నెలలు దాటిందని అయినప్పటికీ గ్రామాల లో డ్రైనేజీలు సిసి రోడ్ల వ్యవస్థ అత్యంత దయనీయస్థితిలో ఉందని అన్నారు. కొంకణి వానీ పల్లి గ్రామంలో గత ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సిసి రోడ్లకు పది లక్షల కేటాయించారని ప్రస్తుత ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మరో ఐదు లక్షలు కేటాయించారని తెలిపారు. ఈ 15 లక్షలతో గ్రామంలో సిసి రోడ్లు అరకొరగావేస్తున్నారని ఆరోపించారు. కొత్తగా ఏర్పడిన కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ లేక కాలనీవాసులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయినప్పటికీ పాలకులకు చీమకుట్టినట్లయినా లేదని మండిపడ్డారు. కొత్త కాలంలో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీను గోవిందు రాములు సాయిలు మహేష్ కవిత పాల్గొన్నారు

# ఆజంజాహీ మిల్లు కార్మిక భవన్ కూల్చివేతపై ఆగ్రహం

- కాసం ఓం నమశ్శివాయను అరెస్ట్ చేయాలి : వరంగల్ చౌరస్తాలో కార్మికుల నిరసన



కాశిబుగ్గ: ఆజంజాహీ మిల్లు కార్మిక భవన్‌ను కూల్చివేసిన కాసం ఓం నమశ్శివాయను అరెస్టు చేయాలని కోరుతూ ఆజంజాహీ మిల్లు కార్మికులు వరంగల్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కాసం ఓం నమశ్శివాయ కార్మిక భవన్‌ను దౌర్జన్యంగా కూల్చి, అందులోని వస్తువులు, బీరువాలు, బెంచీలు, యూనియన్ పత్రాలు, ఆర్థిక సంబంధమైన డాక్యుమెంట్స్‌ను ఎత్తుకెళ్లారని తెలిపారు. తప్పుడు పత్రాలతో కార్మిక భవన్ ఆక్రమణకు ప్రయత్నించిన కాసం ఓం నమశ్శివాయను అరెస్ట్ చేయాలని, ఆజంజాహీ మిల్లు కార్మికులకు న్యాయం జరిగే వరకూ జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు కార్మికులకు అండగా ఉండాలని డిమాండ్ చేశారు. కార్మికుల ధర్నాకు ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, సీటీవో ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలియజేశారు. ఆజంజాహీ మిల్లు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఇనుముల శ్రీనివాస్, ఆరెల్లి కృష్ణ నాయకులు కాశీం, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# జాన్ వెస్లీ ఎంపిక పట్ల హర్షం

## శుభాకాంక్షలు తెలిపిన మండలం సీపీఐఎం నాయకులు



దేవరకద్ర ప్రతినిధి,జనవరి29(తీన్మార్ న్యూస్): తెలంగాణ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల మదనాపురం మండల సీపీఐఎం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా మండలం కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ జాన్ వెస్లీ కి శుభాకాంక్షలు తెలిపి రెడ్ సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వెంకట్ రాములు మాట్లాడుతూ విద్యార్థి యువజన అదేవిధంగా కేవీపీఎస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అంటరానితనానికి వ్యతిరేకంగా సైకిల్ యాత్ర వారు నిర్వహించరని తెలిపారు. ప్రజా సంఘాలలో చురుగ్గా పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి నేడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సంగారెడ్డి జిల్లాలో కేంద్రంలో జరిగిన మహాసభల్లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన అమరచింత పట్టణ నివాసి అయిన జాన్ వెస్లీని సిపిఎం పార్టీ రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మని వర్ధన్,చెన్నయ్య, వెంకటేష్, చీర్ల ప్రసాద్ చిరంజీవి, మాసన్న, లక్ష్మయ్య, మొగిలి, శివాజీ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారుల పాత్ర కీలకం

- రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, జనవరి 29 (తీన్మార్ న్యూస్): రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకై నియమించిన నోడల్ అధికారులతో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ హాలులో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా పనిచేయాలని ఎన్నికల విధులు నిర్వహించే ప్రతీ అధికారి ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేసిన హ్యాండ్ బుక్ ను క్షుణంగా చదివి అవగాహన తెచ్చుకోవాలన్నారు. అనంతరం ఎంపీడీఓ లతో సమీక్షిస్తూ గ్రామసభలలో వచ్చిన దరఖాస్తు లను త్వరితగతిన పరిశీలించి ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయాలనీ ఎంపీడీఓ లని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పంచాయతీ సెక్రటరీ లు పన్ను వసూళ్ల పైన దృష్టి పెట్టాలన్నారు. నర్సరీ ల గురించి మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీ నర్సరీ లలో బ్యాగ్ లలో విత్తనాలను నాటలని, నారు మడులను విధిగా పెంచాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ మాధురి షా, డి ఆర్ డి ఓ వసంత, డీపీవో స్వరూప రాణి, నోడల్ అధికారులు పాల్గొన్నారు

# హలో బీసీ -చలో వరంగల్

- బీసీ రాజకీయ యుద్ధభేరికి తరలి రండి
- తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అశోక్



జయశంకర్ భూపాలపల్లి, జనవరి 29 (తీన్మార్ న్యూస్): ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం రోజున ఆర్ట్స్ కళాశాలలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రాంగణంలో నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధబేరికి ఉమ్మడి వరంగల్ జిల్లా ముదిరాజ్ బంధువులు అందరూ తరలి రావాలని కోరుతూ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డా" బండా.ప్రకాష్ ఆదేశానుసారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య, చీఫ్ ప్రమోటర్ చిలుకల పాణిల పిలుపు మేరకుజిల్లా యూత్ అధ్యక్షులు మారబోయిన. ధనుంజయ ఆధ్వర్యంలో ఈరోజు రేగొండ మండల కేంద్రంలో చలో వరంగల్ బీసీ గర్జన మీటింగ్ కి సంబందించిన పోస్టర్ ఉదయం 10:00 గంటలకు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగాముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ హాజరై పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ, రాజకీయ పార్టీలు ఏవైనా బీసీలను వారి ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటూ మనల్ని వంచన చేస్తూ ఏ పార్టీకి కూడా బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని మన రాజకీయ వాటాను మనం కొట్లాడి సాధించుకోవాలి తప్ప మరో మార్గం లేదని ఆయన అన్నారు. ఈ యొక్క పోరాటానికి వరంగల్ వేదికగా బీసీ రాజకీయ యుద్ధభేరి సభకు అందరూ ఇందులో పాత్రులు కాగలరని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్ ముదిరాజ్ జయశంకర్ జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు నిమ్మల రాజు, జిల్లా యువత ఉపాధ్యక్షులు పరిష శురేష్ చిట్యాల మండల అధ్యక్షులు పుట్ట మొగిలి, కొత్తపల్లి గోరి మండల అధ్యక్షులు బమ్మ తిరుపతి, యువత అధ్యక్షులు దండబోయిన సంతోష్, రేగొండ మండల అధ్యక్ష, కార్యదర్శులు లు బొజ్జం ప్రవీణ్,, సాదు నగేష్ ల మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్ లు బండి భద్రయ్య,, బోయిని తిరుపతిల, రామన్నగూడెం, నారయణపురం గ్రామాల మత్స్య శాఖ అధ్యక్షులు జంగేటి రవి, మౌటం భద్రయ్య ల జిల్లా మహాసభ నాయకులు జంగేటి సుధాకర్,. కిన్నెర కుమార్,తిర్మలగిరి గ్రామ అధ్యక్షులు ఈర్ల స్వామి,కుల సంఘం నాయకులు బోయిని సదయ్య, బోళ్ల రవీందర్ జంగేటి సంజీవ్, వనం నరేష్. ఈర్ల అనిల్, భైరగని రవి రుద్రవేణి సాంబయ్య తాళ్ల రవీందర్ ముదిరాజ్ కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం

## బాగా చదవాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 29 (తీన్మార్ న్యూస్): అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం బాగా చదవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థులకు సూచించారు. బుధవారం గణపురం కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు బాగా చదువి మంచి గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. వంటగదిని పరిశీలించారు. వంట సామాగ్రిని విద్యార్థుల కోసం వండిన పదార్థాలను పరిశీలించారు. పాఠశాలలో నిలువచేసిన వంట సామాగ్రిని తనిఖీ చేసి సరిపడా వస్తువులు ఉన్నాయా లేదా వంట కోసం ఉపయోగపడే సామాగ్రి అవసరం ఉందా అని ఎస్ఓ లావణ్యను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చలికాలంలో అన్ని సంక్షేమ వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన గీజర్ లు పనిచేస్తున్నాయా లేదా దుప్పట్లు సరిపడా ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో మరుగుదొడ్లు, స్నానాల గదులు పాతబడిపోవడం వల్ల విద్యార్థినిలకు ఇబ్బంది ఎదురవుతుందని అదేవిధంగా లో వోల్టేజీ సమస్య ఉందని, మిషన్ భగీరథ నీరు రావడంలేదని ఎస్ఓ లావణ్య కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు ఇచ్చారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పాఠశాలలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తమకు దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా అంచనాలు తయారు చేపించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి పడి చదివి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పాఠశాలలోని సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తేవాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని డిఈఓను ఆదేశించారు. అనంతరం కుందూరుపల్లి ఎంపీపీఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాజేందర్, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, గిర్దావర్ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమ వివాహమే హత్యకు కారణం

- పథకం ప్రకారమే కృష్ణ హత్య
- ఆరుగురు నేరస్తుల అరెస్టు
- హత్యకు ఉపయోగించిన కారు, ఒక కత్తి, 5 సెల్ ఫోన్ లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా యస్పీ సన్ ప్రీత్ సింగ్



సూర్యాపేట, జనవరి 29 (తీన్మార్ న్యూస్):: కుల దురహంకారంతో పథకం ప్రకార%శీ% వడ్లకొండ కృష్ణను హత్య చేసిన ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి హత్య కేసుపై బుధవారం స్థానిక యస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడించారు. హత్యకు గురైన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి కృష్ణ, పిల్లలమర్రి గ్రామానికి చెందిన కోట్ల నవీన్ ల మధ్య ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది.దీంతో కృష్ణ తరచూ నవిన్ ఇంటికి వెళ్ళేవాడు. ఈ క్రమములో నవీన్ చెల్లెలు భార్గవి, బంటి ప్రేమించుకున్నారని భార్గవి కుటుంబ సబ్యులు వీరి ప్రేమను అంగీకరించలేదు. దీంతో ఇరువురు కుటుంబ సబ్యులకు తెలియకుండా వివాహము చేసుకున్నారు. ఇది భార్గవి కుటుంబ సభ్యులకు ఇష్టం లేదు దీంతో వారు కృష్ణను అంతం చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు.ఇందులో భాగంగా తాళ్లగడ్డకు చెందిన బైరు మహేశ్ తో పాటు నల్గొండకు చెందిన మరో యువకుడు నువ్వుల సాయి చరణ్ సాయం తీసుకున్నారు. ప్లాన్ లో భాగంగానే కొన్నాళ్లుగా కృష్ణతో నిందితుడు బైరు మహేశ్ స్నేహం చేస్తున్నట్లు నటించాడు, ఈ పథకాన్ని ఈ నెల 19వ తేదీన అమలు చేయాలని చూసినప్పటికీ సాధ్యం కాలేదు, మరోసారి ప్రయత్నించి విఫలం అయ్యారని,ఈ క్రమంలో ఈ నెల 26 న ఆదివారం రాత్రి హత్యకు పాల్పడ్డారు. ఇందుకు గాను 26 వతేదీ సుమారు 4.40 గంటల సమయములో మహేశ్ అనే నింధితుడు హత్యకు గురైన కృష్ణకు ఫోన్ చేసి చేసి పని ఉన్నది రమ్మని చెప్పి బంటి వస్తున్నాను అని చెప్పగానే పథకం ప్రకారం మహేశ్ వెంటనే నవీన్ కు ఫోన్ చేసి మేము వస్తున్నం అలర్ట్ గా ఉండమని చెప్పినాడు. బంటి తన స్కూటి పై మహేశ్ ఇంటి ముందుకు రాగా మహేశ్ బంటి స్కూటి ఎక్కి ఇద్దరు పార్టీకి కావాల్సిన డ్రింక్స్, తినుబండారాలు కొనుక్కొని సూర్యాపేటలోని జనగామ క్రాస్రోడ్డు సమీపం లోని మహేశ్ వ్యవసాయ భూమి వద్ద కు చేరుకున్నారు. మహేశ్ మద్యం తాగగా, కృష్ణ కూల్ డ్రింక్ తాగాడు. ఆ రోజు సాయంత్రం అక్కడ సుమారు 3-4 గంటల సేపు కూర్చున్నారు. మహేశ్ కొద్ది దూరము వెళ్ళి నవీన్ కు ఫోన్ చేసి, నేను బంటి మెడ అందుకోగానే వారిని రమ్మని చెప్పినాడు.ఇంటికి వెళ్లుదామని బంటి స్కూటర్ స్టార్ట్ చేయగా, మహేశ్ స్కూటర్ వెనకాల ఎక్కి కూర్చున్నాడు.బంటి స్కూటర్ కదిలిస్తుండగా మహేశ్ బంటి మెడకు చుట్టూ చేయి వేసి గొంతు నొక్కి గట్టిగా పట్టుకున్నాడు. అప్పటికే అక్కడ కంప్లచెట్లలో దాక్కున్న నవీన్, వంశీలు పరిగెత్తుకుంటూ వచ్చారు. వెంటనే బంటి కాళ్ళు వంశీ పట్టుకోగా, నవీన్ కూడా బంటి గొంతు పట్టికొని వత్తినాడు. కొట్టి చనిపోయినాడని నిర్ధారించుకున్న తరువాత నవీన్ తన ఎర్టీగ కారులో ఉన్న ఒక ప్లాస్టిక్ పెద్ద బస్తాలో బంటి శవాన్ని వేసి, తాడుతో మూట కట్టి, కారు వెనుక డిక్కీలో వేశారు. నవీన్, వంశీలు బంటి శవాన్ని పాత సూర్యాపేట లో బంధువుల ఇంటిలో ఉన్న తమ నాయనమ్మ బుచ్చమ్మ కు చూయించారు.అక్కడి నుంచి నల్గొండలో ఉన్న తన ఫ్రెండ్ సాయి చరణ్ వద్దకు వెళ్ళి శవాన్ని చూపెట్టేందుకు కారులో వెళ్లారు. చరణ్ ను కారు వద్దకు తీసుకొని వచ్చి బంటి శవము మూటను చూపించారు. వెంటనే చరణ్ భయంతో కారు దిగి వెళ్ళినాడు. అక్కడి నుండి వారు కారులో తిరిగి సూర్యాపేటకు వెళ్లే దారిలో పాత సూర్యాపేటకు వెళ్ళి నాయనమ్మ కోట్ల బుచ్చమ్మను, వంశిని లేపారు. బంటి స్కూటర్ వంశీ తీసుకొని కారు వెనుక నుండి రాగా మళ్ళీ పిల్లలమర్రి గ్రామ శివారులో గల చెర్వు కట్ట చివరలో మూసి కెనాల్ ప్రక్కన బంటి మృతదేహాని పడేశారు. అనంతరం వారు అక్కడి నుండి పాత సూర్యాపేటకు వెళ్ళి అక్కడ కోట్ల బుచ్చమ్మ ఉన్న వారి బందువు ఇంట్లో ముగ్గురు పడుకున్నారు. తరువాత అక్కడి నుండి కారులో మహేష్, నవిన్, వంశీలు హైద్రాబాద్ కు వెళ్ళి అక్కడ ఉండి 28 వ తేది రాత్రి పిల్లలమర్రిలోని నవీన్ ఇంటికి రావడం జరిగింది. సమాచారం అందుకొని బుధవారం ఉదయము పోలీస్ లు వారిని అరెస్టు చేశారు.వీరి నుండి హత్యకు ఉపయోగించిన ఎర్టీగా కారు, ఒక కత్తి, 5 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు.వీరిపై ఎస్సి,ఎస్టీ యట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. నింధితుల గత నేర చరిత్ర ఉందని ఇందులో కోట్ల నవీన్ సూర్యాపేట రూరల్ పిఎస్ పరిధిలో నాలుగు పాత కేసులలో ముద్దాయిగా ఉన్నాడు. అదేవిధంగా బైరు మహేశ్ టౌన్ పిఎస్ పరిధిలో తొమ్మిది పాత కేసులలో ముద్దాయిగా ఉన్నాడు. అదేవిధంగా టౌన్ పి.యస్ యందు రౌడీ షీట్ వుంది. కోట్ల సైదులు సూర్యాపేట రూరల్ పిఎస్ పరిధిలో ఒక పాత కేసులో ముద్దాయిగా ఉన్నాడు. కోట్ల వంశి సూర్యాపేట రూరల్ పిఎస్ పరిధిలో మూడు పాత కేసులలో ముద్దాయిగా ఉన్నాడు.కోట్ల బుచ్చమ్మకు సూర్యాపేట రూరల్ పిఎస్ పరిధిలో రెండు పాత కేసులలో ముద్దాయి గా ఉన్నది. నువ్వుల సాయిచరణ్ నల్లగొండ II టౌన్ పిఎస్ పరిధిలో ఒక పాత కేసులో ముద్దాయిగా ఉన్నాడు.ఇక హత్యకు గురైన కృష్ణ పై కూడా 3 కేసులు ఉన్నాయి. కులాంతర వివాహం నేపథ్యంలో ఇరు కుటుంభాలకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని యస్పీ తెలిపారు. అమ్మాయి తరుపు కుటుంబ సబ్యులు మనసులో పెట్టుకుని ప్లాన్ ప్రకారం హత్యచేశారని పేర్కొన్నారు. సోదరులైన కోట్ల నవీన్, వంశీ లు స్నేహితుడైన బైరు మహేష్ తో కలిసి హత్యకు పాల్పడ్డారని చెప్పారు. అమ్మాయి సోదరులైన కోట్ల నవీన్, వంశీ, తండ్రి సైదులు, నాయనమ్మ బుచ్చమ్మ, స్నేహితుడైన మహేష్, సాయి చరణ్ లను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. హత్యలో ఇంకా ఎవరైనా ఉంటే దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు. ఇలాంటి వాటికి ఎవ్వరూ పాల్పడవద్దని ప్రేమ వివాహాలు, కులాంతర వివాహాల చేసుకుంటే పోలీసు వద్దకు రావాలని సూచించారు. ఇబ్బంది పెట్టె వారు ఉంటే పోలీసులకు సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి చర్యల వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తుందని ఎస్పి అన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీ రవి,సిఐ రాజశేఖర్, యసై బాలు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను వేగవంతం చేయాలి

### రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్

వరంగల్ జిల్లా, జనవరి 29 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లాలో నిర్మాణం అవుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఆదేశించారు. బుధవారం ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించేందుకు వచ్చిన ఆయనను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ తో కలిసి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2021లో చేపట్టిన భవన నిర్మాణ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో, ఇంకా ఏ ఏ పనులు పెండింగ్ లో ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. 56 ఎకరాలల్లో 24 అంతస్తులతో నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ఆర్ అండ్ బి ఎస్ఈ రాజేశ్వరరావు, సీఈ నాగేంద్రనాథ్, డిఈ జితేందర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్పొరేటర్లతో ప్రత్యేక సమావేశం



వరంగల్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ వరంగల్ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన కార్పొరేటర్లతో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం రోజున సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సైతం హాజరుయ్యారు. డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కౌన్సిల్లో చర్చించాల్సిన తీరుపై కార్పొరేటర్లకు దిశా నిర్దేశం చేశారు.

# నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు

- జిల్లా డిఎస్పి వెంకటేశ్వరరావు
- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపైన చర్యలు తప్పవు
- కాలనీలలో కొత్త వ్యక్తుల కదలికను పోలీసులకు సమాచారం ఇవ్వాలి.





ఆత్మకూర్ జనవరి 29 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వనపర్తి డిఎస్పీ,వెంకటేశ్వర రావు, మరియు పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని స్థానిక బిసి కాలనీల లో పోలీసులు ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించి సుమారు 250 ఇళ్లను సోదాలు చేశారు. పత్రాలు సరిగా లేని మరియు నెంబర్ ప్లేట్ లేని ద్వి చక్ర 32 వాహనాలు అదుపులోకి తీసుకొని సీజ్ చేసి ఆత్మకూర్ పోలీస్టేషన్ కు తీసుకువెళ్లారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కాల మరియు గుడుంబా తయారీ, గంజాయిని విక్రహిచడం, పీడీస్ రైస్ అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుడుంబా,గుట్కా,గంజాయి లాంటి అక్రమ వ్యాపారం, చట్ట వ్యతిరేకమైన కార్యాకలాపాలకు పాల్పడకూడదన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనాల సంబందించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూరెన్స్ వర్తించదు మరియు ఇన్సూరెన్స్ గడువు ముగిషాక ముందే దానిని రెనివల్ చేపించుకోవాలని సూచించారు. మహిళల భద్రతే పోలీసుల లక్ష్యం అన్నారు. మహిళలు, యువతులు, చిన్నపిల్లలతో మర్యాదగా ప్రవర్తించి వారిని గౌరవించాలి. మన కుటుంబ సభ్యులతో ఎంత మర్యాదగా ఉంటామో బయట వారితో కూడా అలాగే మెదలాలని సూచించారు.మహిళ పట్ల, చిన్న పిల్లలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చే అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ప్రజల రక్షణ, ప్రజలకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. కాలనలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. మీ కాలనీ లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే డయల్ 100 కు గాని సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు.

సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని మనకు తెలిసినటువంటి నెంబర్ నుంచి వచ్చిన మెసేజ్లను లింకును ఓపెన్ చేయొద్దని, అత్యాశకు పోయి లాటరీ వచ్చిందని, లోన్ వచ్చిందని వచ్చిన, ఏదైనా గిఫ్ట్ లు వచ్చాయని ఫోన్ కాల్స్ వచ్చిన మెసేజ్ లు వచ్చినా వెంటనే వాటికి సమాధానమిస్తూ ఓటిపి లను పిన్ నెంబర్లను చెప్పకూడదు.

సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన ట్లయితే వెంటనే 1930 లేదా డయాల్ 100 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ వివిధ పోలీస్టేషన్ల ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, మరియు కానిస్టేబుల్స్, మహిళ కానిస్టేబుళ్లు. హెూంగార్డ్స్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు పథకాలను అమలు చేయడం హర్షణీయం

**ఆత్మకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగేపాగా వంశీ**



ఆత్మకూర్ జనవరి 29 తీన్మార్ న్యూస్:- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఒకే రోజు 4 సంక్షేమ పతకాలను ప్రారంభిస్తూ అమలు చేయడం హర్షణీయం, ఆత్మకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగేపాగా వంశీ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాలు పేద, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ అంటేనే నమ్మకం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న 4 సంక్షేమ పతకాలను పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కు, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కి, ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సర్వే పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 29 (తీన్మార్ న్యూస్): అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ బుధవారం మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలో జరుగుతున్న చిన్న కాళేశ్వరం కాలువకు సంబంధించిన సర్వే పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా మహాదేవపూర్ తహశీల్దార్ ప్రహ్లాద్ , డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రాములు, మండల సర్వేయర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువ పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా సమయానికి పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.అధికారుల సమన్వయంతో త్వరితగతిన సర్వే పూర్తిచేసి తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థుల సహకారంతో కాలువ పనులు వేగంగా ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# అంతరాయం లేని సరఫరా లక్ష్యం

ములుగు జిల్లా, జనవరి 29 (తీన్మార్ న్యూస్): రానున్న వేసవిలో అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడానికి కృషి చేయాలని టిజిఎన్పీడీసీఎల్ భూపాలపల్లి నోడల్ ఆఫీసర్ బీకాం సింగ్ ములుగు డివిజన్ ఆఫీసులో బుధవారం భూపాలపల్లి ములుగు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు కార్యాచరణ ప్రణాళిక మేరకు సకాలంలో పనులు పూర్తి చేయించాలన్నారు. భూపాలపల్లి సర్కిల్ పరిధిలో విద్యుత్ డిమాండ్కు అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఆస్పత్రులు ఇతర అత్యవసర సర్వీసులకు ప్రత్యామ్నాయ సరఫరాకు ఇంటలింకింగ్ వ్యవస్థను పూర్తిగా ప్రతిష్టపరచాలని ఆదేశించారు విద్యుత్ అంతరాయాలను పరిష్కరించడానికి ఎమర్జెన్సీ టీం వాహనాలను ఉపయోగించాలని వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.




ఈ సమావేశంలో ములుగు, భూపాలపల్లి అధికారులు ఎస్ ఈ భూపాలపల్లి మల్చూర్ నాయక్ మరియు డిఈ ములుగు నాగేశ్వరావు, డిఈ ఎం.ఆర్.టి సదనందం మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు

మహబూబాబాద్ జిల్లా, జనవరి 29 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ కుష్ఠ వ్యాధిగ్రస్తులకు అందించిన విశిష్ట సేవలకు ప్రతీ సంవత్సరం జనవరి 30 గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని తలపెడుతున్న కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13 వ తేదీ వరకు స్పర్శ్ కుష్ట వ్యాధి అవగాహన కార్యక్రమాలు మరియు జాతీయ కుష్ట వ్యాధి నిర్మూలన దినోత్సవాలను నిర్వహిస్తున్నామని లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ నేడు ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో భాగంగా సమాజంలోని లెప్రసీ రోగులను ప్రేమతో ఆదరించాలని మరియు భారతదేశం నుండి ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని తద్వారా మన ఆశయం "బీట్ లెప్రసీ"(బీట్ లేప్రోజీ) నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు. అందరికీ అవగాహన కల్పిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించాలన్నారు. జిల్లాలో లెప్రసీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గురించి తెలియచేస్తూ మరియు లెప్రసీ వ్యాధిగ్రస్తులు చికిత్స తీసుకోకపోతే అంగవైకల్యాలు సంభవిస్తాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## మనోవికాస కేంద్రంను సందర్శించిన జి కంపెనీ బెటాలియన్ సిబ్బంది



### జి కంపెనీ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణి

మామునూర్, జనవరి 29 (తీన్మార్ న్యూస్): హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంను సందర్శించిన బెటాలియన్ జి కంపెనీ సిబ్బంది. మామునూర్ నాలుగవ బెటాలియన్ కమాండెంట్ శ్రీ బి రామ్ ప్రకాష్ ఉత్తర్వుల మేరకు అన్యూవల్ రిఫ్రెషర్ కోర్స్ లో భాగంగా జి కంపెనీ అధికారులు మరియు సిబ్బంది హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంను సందర్శించి వారికీ నిత్యావసర వస్తువులు, ఫ్రూట్స్ అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో జి కంపెనీ ఇంచార్జి ఓసి హరీష్, ఆర్ఎస్ఐ మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

హన్మకొండ, జనవరి 29 (తీన్మార్ న్యూస్): హన్మకొండ క్యాంప్ ఆఫీస్ లో గ్రేటర్ వరంగల్ హన్మకొండ 59 వ డివిజన్ కు చెందినా బిఆర్ఎస్ పార్టీకి చెందిన యూత్ నాయకులు జిల్లా మీడియా ఐటీ సెల్ చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలోవరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ వారికి కాంగ్రెస్ ఖండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చేరుతున్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకలారం ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తోందని, ఇది చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేని పోనీ కుంతీ సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ



పథకాలను ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేర్రిన వారిలో 59 వ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ మహమ్మద్ వసీం, ఖాలిద్, హుసేన్, యాదగిరి రాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమలో మహమ్మద్ అంకుష్ కౌటిల్ రెడ్డి, రాప్రసేడ్, నల్ల సత్యనారాయణ, పల్లకొండ సతీష్, కోన శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్

అమరచింత జనవరి 28 తీన్మార్ న్యూస్: వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ ఆర్ గిరిధర్, ఐపీఎస్ ఆదేశానుసారం వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని స్థానిక యూనియన్ బ్యాంక్ ఆవరణంలో అమరచింత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు నిర్వహించినారు. ఇట్టి సదస్సులో సైబర్ క్రైమ్ అవేర్నెస్ గురించి అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యం లో కొందరు సైబర్ నేరస్థులు ఎదో బ్యాంకు పేరిట వాట్స్ యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు మరియు పిక్చర్ ' బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో APK files పంపిస్తున్నారు. దీన్ని మనము accept చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుంది, అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్ళున్నది. దీని ద్వారా సైబర్ నేరస్థులు మన Google Pay / Phone Pay ?? UPI డబ్బులు దోచేస్తున్నారు. ట్రేండింగ్ లో వున్న టాపిక్ ద్వారా APK Files పంపి డబ్బులు కొట్టేస్తున్నారు. కాబట్టి అందరికి మనవి చేసేది ఏమంటే ఏదయినా apk files వస్తే



మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదు. మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే రిఇన్స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యండి. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయ్యండి లేదా www.cybercrime.gov.in వెబ్ సైటు లో రిపోర్ట్ చేయాలని వారు సందర్భంగా సూచించారు. ఇట్టి కార్యక్రమంలో అమరచింత పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూ జే (143) ఆత్మకూరు మండల నూతన కమిటీ ఎన్నిక

**- మండల అధ్యక్షులుగా సి. ప్రవీణ్ కుమార్ (సూపర్ టీవీ జిల్లా స్టాపర్ ) ఏకగ్రీవ ఎన్నిక**






ఆత్మకూర్ జనవరి 29 తీన్మార్ న్యూస్:-

తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (143) మక్తల్ నియోజకవర్గం ఆత్మకూర్ మరియు అమరచింత మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ నూతన మండల కార్యవర్గాన్ని బుధవారం రోజు స్థానిక ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఇట్టినూతన కార్యవర్గ అధ్యక్షులుగా సి ప్రవీణ్ కుమార్, జనరల్ సెక్రటరీ అజయ్ కుమార్( వాస్తవాలు టీవీ మరియుదినపత్రిక) వైస్ ప్రెసిడెంట్ సురేష్( చోటా న్యూస్), చందు గౌడ్,(అమ్మ న్యూస్) జనార్ధన్(ఏ బి న్యూస్),మాసన్న(గవాక్షం) జాయింట్ సెక్రటరీలుగా కిషోర్( ఆర్ టి ఐ తెలుగు దినపత్రిక ),రంగనాథ్( నేటి విశ్వం), మల్లేష్ గౌడ్(5 న్యూస్) ,కర్ణాకర్(వాస్తవాలు రిపోర్టర్) కోశాధికారులుగా జిందే మురళీకృష్ణ( టీ మీడియా),ఏ లక్ష్మణ్,( తీన్మార్ దినపత్రిక ) ప్రతాపరెడ్డి( ఆంధ్ర భీమ్) కార్యవర్గ సభ్యులుగా బాలస్వామి, మహమూద్, ప్రసాద్, చారి, రవి,శ్రీకాంత్,విజయ్,రంజిత్ ఎన్నికయ్యారు. ఇట్టి నూతన కమిటీని ఆత్మకూరు మండల ప్రజా ప్రతినిధులు ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు శాలువాతో సత్కరించి సన్మానించారు.

# సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న సిఎండి టీజీఎన్పీడీసీఎల్






ములుగు జిల్లా, జనవరి 29 (తీన్మార్ న్యూస్): మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను శ్రీ వరుణ్ రెడ్డి సిఎండి టీజీఎన్పీడీసీఎల్ దర్శించుకోవడం జరిగింది మరియు మినీ మేడారం జాతరకు సంబంధించిన పనులను త్వరగా ముగించాలని మేడారం జాతరకు ఎటువంటి అంతరాయం రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు మరియు సిబ్బందికి ఆదేశించడం జరిగింది. అలాగే నూతనంగా నిర్మిస్తున్న 33 కెవి లైన్ ములుగు నుండి మల్లంపల్లి వరకు పరిశీలించడం జరిగింది. వరుణ్ రెడ్డి మాట్లాడుతూ మినీ జాతరకు విద్యుత్ సిబ్బంది అందరూ సన్నద్ధంగా ఉన్నారని జాతరకు ఎటువంటి అంతరాయం రాకుండా జాగ్రత్తలు తీసుకుంటారని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ బీకాం సింగ్, ఎస్ ఈ భూపాలపల్లి మల్చూర్ నాయక్ మరియు డి ఈ ములుగు నాగేశ్వరావు డి ఈ ఎం ఆర్ టి సదనందం మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ జాగ్రత్తలపై అధికారుల అవగాహన కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా, జనవరి 29 (తీన్మార్ న్యూస్): రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని కురవి గేట్ క్యాబ్స్ అండ్ డీసీఎం అసోసియేషన్ మహబూబాబాద్ వద్ద డ్రైవర్స్ కి రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్, పొగ మంచు లో డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఓవర్లోడ్ వలన జరిగే ప్రమాదాలు, వాహనాలకు ఉండవలసిన పాత్రలు, ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సాయిచరణ్,



వెంకట్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డీసీఎం క్యాబ్స్ మోటార్ యూనియన్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటకు పొంచి ఉన్న 'కరువు' ?

**- చెరువులు, చెక్ డ్యామ్‌లకు మరమ్మతులు శూన్యం**

**- యాసంగికి తప్పని సాగునీటి పాట్లు**

**- జనవరి 26తో వరి నాట్లకు చెల్లు.. తగ్గుతున్న భూగర్భ జలాలు**

**- ఆందోళనలో అన్నదాతలు**




మహబూబాబాద్: కరువు ముంచుకొస్తోంది. సాగునీటి ఎద్దడి వెంటాడుతోంది. వాగులు ఎండిపోతున్నాయి. కట్టలు తెగిన చెరువులో చుక్కనీరు లేదు. యాసంగి సాగు కడగండ్ల పాలైంది. వరి సాగు పెరగనంటోంది. పచ్చని పొలాలు ఎడారులుగా మారుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ఇదంతా నాణేనికి ఒకవైపు.. మరోవైపు ఆకేరు, మున్నేరు, పాలేరు వాగుల్లో ఇసుక తోడేస్తున్నారు.. ఫలితంగా చలిమెలు ఎండిపోతున్నాయి. ఫలితంగా వరి పొలాలు బీటలు వారే పరిస్థితి రాగా అన్నదాత ఆశలు ఆవిరవుతున్నాయి. ఇదీ మహబూబాబాద్ జిల్లా రైతుల దీనస్థితి. జిల్లావ్యాప్తంగా 18 మండలాలు, 487 గ్రామాలు, 4 మున్సిపాలిటీల పరిధిల్లో యాసంగి వరి సాగు గత వేసవితో పోలిస్తే ఈసారి గణనీయంగా తగ్గింది. 2023–24 యాసంగిలో 1,28,978 ఎకరాల్లో వరి సాగవగా, 2024–25 యాసంగిలో 1,49,353 ఎకరాల్లో వరి సాగవుతుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. జనవరి 27 నాటికి కేవలం 90,239 ఎకరాల వరి మాత్రమే సాగైంది. అధికారుల అంచనా ప్రకారం ఇప్పటికే 60,000 ఎకరాల వరి సాగు మైనస్‌లో ఉంది. మరో వారం రోజుల్లో 15వేల నుంచి 20వేల ఎకరాల్లో వరి సాగయ్యే అవకాశాలున్నప్పటికి గతేడాదితో పోలిస్తే 20వేల ఎకరాల్లో వరి సాగు తగ్గే పరిస్థితి నెలకొంది. ఇతర పంటలు గతేడాదిలో జిల్లావ్యాప్తంగా జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, మినుములు, పెసలు, ఉలవలు, బొబ్బర్లు మొత్తం కలిసి 1,82,072.57 ఎకరాల్లో సాగైంది. ఈ ఏడాది యాసంగిలో వ్యవసాయ అధికారులు 2,04,018 ఎకరాల్లో అన్ని పంటల సాగు వస్తుందని అంచనా వేశారు. కానీ, 1,30,467 ఎకరాల సాగు మాత్రమే వచ్చింది. గతేడాదితో పోలిస్తే సుమారు 50వేల ఎకరాల్లో అన్ని పంటల సాగు తగ్గింది. ప్రధానంగా సాగునీటి ఎద్దడితో పాటు, వాతావరణ పరిస్థితులు, విద్యుత్, పెట్టుబడి సమస్యలు కారణంగా కనిపిస్తున్నాయి.

# పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

సిద్దిపేట: జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక బద్ధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మార్చి 21 నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులకు సిద్ధం చేయడం కోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లు, కేజీబీవీల ప్రత్యేక అధికారులతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల వారిగా పదవ తరగతి పరీక్షలలో పూర్తిస్థాయిలో ఉత్తీర్ణత సాధించడం కోసం ఆయా పాఠశాలలు అనుసరిస్తున్న విధానం గురించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల మాదిరిగానే జిల్లా పదవ తరగతి పరీక్షలో ఈ సంవత్సరం కూడా పై భాగంలో నిలిచేలా ప్రణాళిక బద్ధంగా పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేకంగా చదివించాలని అన్నారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణకు ఇంకా నెలన్నర సమయం మాత్రమే ఉన్నందున ప్రతి ఒక్క విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థుల వెనుకబడి ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించి 100% ఉత్తీర్ణత తీసుకురావాలని అన్నారు. జనవరి మొదటి వారం వరకే సిలబస్ పూర్తి అయినందున ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక సమయం కేటాయించి చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులను ఒక ఉపాధ్యాయుడు దత్తత తీసుకొని చదివించాలని అన్నారు. అదనపు సమయాల్లో చదివిస్తున్నందున విద్యార్థులకు స్నాక్స్ కొరకు 25 లక్షల రూపాయలు అందిస్తానని వాటిని ఉపయోగించి విద్యార్థులకు స్నాక్స్ అందించాలని అన్నారు. అన్ని సబ్జెక్టులలో ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించాలని విద్యార్థుల వారీగా టెస్టుల వారీగా అసైన్మెంట్ షీట్ అన్ని పాఠశాలలో ఉండాలని అన్నారు. అలాగే పిల్లల అభ్యసన స్థాయి విషయాన్ని పేరెంట్స్ కు తెలియజేసి పిల్లలు బాగా చదివేల వారిని కూడా ఇన్వాల్వ్ చేయాలని అన్నారు. అనాధలు మరియు నిరుపేద విద్యార్థుల పై వారి వ్యక్తిగత సమస్యలు ప్రభావం చూపకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అవసరమైతే ఇతర శాఖల సహకారం కూడా అందిస్తామని తెలిపారు. ఈ నెలన్నర రోజులు విద్యార్థులు ఆబ్సెంట్ కాకుండా చూడాలన్నారు. విద్యార్థులు స్వేచ్ఛ చదివే అవకాశం ఇవ్వాలని, వారికి పెట్టే ఆహారం కూడా పూర్తిస్థాయిలో తినేలా చూడా లని అన్నారు. విద్యార్థి జీవితంలో కీలకమైన ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తే భవిష్యత్తులో ఎప్పటికీ మిమ్మల్ని విద్యార్థులు గుర్తుంచు కుంటారని ఉపాధ్యాయుల కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాల ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలు, కేజీబీవీ లలో 10815 మంది విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారని వారందరూ పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ద్వారా పరీక్షకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో ప్రైవేట్ స్కూళ్లలో 3309 మంది విద్యార్థులు 10 వ తరగతి చదువుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్ష సెక్రటరీ షౌకత్ అలీ, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మయ్య, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య

**- నిష్ణాతులైన అధ్యాపకులతో బోధన**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




కరీంనగర్: ప్రభుత్వ కళాశాలల్లో నిష్ణాతులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందుతోందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఏర్పాటుచేసిన సోషల్ సైన్స్ ప్రదర్శనశాలను కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన ఫెరియో ఫెస్టా, కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ మహిళా కళాశాలలో 2700 మంది విద్యార్థినిలు అభ్యసించడం గొప్ప విషయం అన్నారు. వీరంతా విజయం సాధించి వివిధ రంగాల్లో స్థిరపడాలని, తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఆర్థికంగా బాగుంటేనే మంచి చదువు చదవగలమని భావనను విడనాడాలని అన్నారు. ప్రభుత్వ రంగంలో అన్ని రకాల సౌకర్యాలతో కూడిన విద్య అందుబాటులో ఉందన్నారు. జిల్లా యంత్రాంగం తరపున కళాశాలకు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఇంటర్ విద్యార్థులు ప్రభుత్వ మహిళా కళాశాల ప్రాంగణాన్ని సందర్శించేలా చూడాలని బాలికల అభివృద్ధి అధికారి కృపారాణిని ఆదేశించారు. అనంతరం కళాశాలలో డిపార్ట్మెంట్ వారీగా ఏర్పాటు చేసిన తరగతి గదులను, ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శన ఆకట్టుకుంది. ఎన్. సి.సి విద్యార్థులు కలెక్టర్ కు గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ప్రిన్సిపాల్ టీ.భాగ్యలక్ష్మి, ఎన్సిసి డాక్టర్ లెఫ్టినెంట్ ఆయేషా షేక్, అధ్యాపకులు, వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్బంధ నీడలో 'ఎన్టీపీసీ' ప్రజాభిప్రాయ సేకరణ

**- భారీగా పోలీస్ బలగాల మోహరింపు**

**- రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకుల ముందస్తు అరెస్ట్**



గోదావరిఖని: పెద్దపల్లి జిల్లా రామగుండం వద్ద ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్ట్ రెండో దశ పనులకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ పోలీసు బందోబస్తు మధ్య సాగింది. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆధ్వర్యంలో ఎన్టీపీసీ జ్యోతినగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టగా.. పోలీస్ బలగాలు భారీగా మోహరించాయి. సుమారు 3వేల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు రాతపూర్వకంగా దరఖాస్తులు తీసుకురాగా లోపలికి పంపించకుండా అడ్డుకున్నారని, పోలీసుల చర్యలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక చిన్న కాగితం పట్టుకుపోతే లోపలికి పోనివ్వడం లేదని, ఇదేం ప్రజాభిప్రాయ సేకరణంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వేదిక వద్దకు వచ్చే క్రమంలో గేటు వద్దనే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేయగా, బీజేపీ నాయకులు లావణ్య పునరావాసం, ఆరోగ్య సేవలు అందించాలని అభిప్రాయపడ్డారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజల సూచనలు నమోదు చేసి సంబంధిత శాఖకు పంపుతున్నట్టు తెలిపారు. ఈ ప్రాజెక్టు రెండో దశ పూర్తయ్యాక రామగుండం దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ప్లాంట్‌గా అవతరించనుందని చెప్పారు. రాజకీయ, ప్రజా సంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నాంసాని శంకర్, ఇతర నాయకులను జైపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జర్నలిస్టులను అడ్డుకోవడం పట్ల వారు నిరసన వ్యక్తం చేయగా, డీసీపీ జోక్యం చేసుకుని పరిష్కరించారు.

# ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలి

## సీపీ డా అనురాధ



సిద్దిపేట: వార్షిక తనిఖీల్లో భాగంగా సిద్దిపేట వన్ టౌన్, మహిళా పోలీస్ స్టేషన్, టాస్క్ ఫోర్స్ కార్యాలయాన్ని పోలీస్ సబ్సిడరీ క్యాంటీన్ లను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ సందర్శించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను మరియు సీజ్ చేసిన వాహనాలను రిసెప్షన్ రికార్డ్ రైటర్ రూమ్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కు సూచించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి.ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి. ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. పోలీస్ సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. విపిఓ, విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు.విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని, వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు రమేష్, జానకి రామ్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కోర్టు లైజనింగ్ సబ్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, సీసీ నితిన్ రెడ్డి, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నా

# 6 నెలల్లో 100 కిడ్నీలు మార్చేశారు...

హైదరాబాద్: హైదరాబాద్ సరూర్ నగర్ లోని అలకనంద ఆస్పత్రిలో కిడ్నీ రాకెట్ గుట్టు బట్టబయలైంది. కిడ్నీ రాకెట్ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సీరియస్ అయింది. ఈ నేపథ్యంలో నిజాలు తెలుసుకునేందుకు ప్రభుత్వం ఇటీవల కమిటీని నియమించింది. ఉస్మానియా హాస్పిటల్ మాజీ సూపరింటెండెంట్ నాగేందర్ నేతృత్వంలో నెఫ్రాలజిస్ట్, న్యూరాలజిస్ట్ లతో పాటు ఈ కమిటీని నియమించారు ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ. ఈ క్రమంలో కిడ్నీ రాకెట్ వ్యవహారంపై అలకనంద ఆస్పత్రికి కమిటీ వెళ్లింది. కానీ హాస్పిటల్ సీజ్ చేసి ఉ ండడంతో కమిటీ సభ్యులు గాంధీ ఆస్పత్రికి బయలుదేరి వెళ్లారు.సామాన్య కష్టాలను క్యాష్ చేసుకుంటూ ప్రాణాలతో చెలగాటమాడుతున్న కిడ్నీ గ్యాంగ్ గుట్టురట్టు అవుతోంది. దర్యాప్తు చేసే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అడ్డగోలుగా ఆస్పత్రిలో నిర్వహిస్తూ.. ఇష్టానుసారంగా కిడ్నీమార్పిడి చేసినట్లు తేలడం ప్రకంపనలు రేపుతోంది. ఈ క్రమంలోనే హైదరాబాద్ సరూర్ నగర్ అలకనంద ఆస్పత్రిలో.. తీగ లాగుతూ కీలక విషయాలు రాబడుతున్నారు. ఈ కేసులో ఇప్పటికే సుమంత్, ఇవినాష్‌తో పాటు పది మందిని అరెస్ట్ చేశారు పోలీసులు.తాజాగా సరూర్‌నగర్ అలకనంద ఆసుపత్రిలో కిడ్నీ రాకెట్ కేసులో.. దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలో కీలకంగా వ్యవహరించిన డాక్టర్ రాజశేఖర్‌ను రాచకొండ పోలీసులు చెన్నైలో అదుపులోకి తీసుకున్నారు. విశాఖపట్నంకు చెందిన రాజశేఖర్‌ను చెన్నై నుంచి హైదరాబాద్‌కు తీసుకొస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో 9మందిని పోలీసులు అరెస్టు చేశారు. కిడ్నీ మార్పిడి రాకెట్ తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతో ముడిపడి ఉండటంతో కేసు కీలకంగా మారింది. ఈ వ్యవహారంలో కిడ్నీలు దానం చేసిన ఇద్దరు, గ్రహీతలు ఇద్దరు గాంధీ ఆసుపత్రిలో కోలుకుంటున్నారు.సంచలనంగా మారిన కిడ్నీ రాకెట్ వ్యవహారంలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. 10 ఏళ్ల నుంచి 150 వరకూ కిడ్నీ సర్జరీలను డాక్టర్ రాజశేఖర్ పెరుమాళ్ చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. ఆరునెలల్లో వంద కిడ్నీ మార్పిడీలు చేసినట్లు గుర్తించారు. గతంలో వైజాగ్‌కు చెందిన డాక్టర్ రాజశేఖర్ ను అరెస్ట్ చేశారు. కిడ్నీ ఆపరేషన్ల కోసం హైదరాబాద్‌లో 3 ఆసుపత్రులు నిర్వహించారు. సైదాబాద్‌లోని జనని ఆసుపత్రిలో 60 కిడ్నీ సర్జరీలు, అరుణ ఆసుపత్రిలో 6, నెలరోజుల్లో అలకనంద ఆసుపత్రిలో 20 కిడ్నీ మార్పిడి సర్జరీలు జరిగినట్లు గుర్తించారు. ఆపరేషన్ చేస్తున్న సమయంలో ముగ్గురు మృతి చెందినట్లు తెలుస్తోంది. దాత, గ్రహీత, వైద్యుడు.. ఎవరికెవరూ తెలియదని.. అక్రమ దందా వ్యవహారాలన్నీ వాట్సాప్ ద్వారానే జరిగినట్లు తెలుస్తోంది. కేసులో కీలక సూత్రధారిగా ఉన్న పవన్‌ను పోలీసులు విచారిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా 50 కోట్లకు పైగా నిందితులు కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. అలకనంద ఆసుపత్రిలో ఒక్కో కిడ్నీ మార్పిడి కోసం..సుమంత్.. లక్షన్నర కమిషన్ తీసుకున్నట్లు విచారణలో తేలింది. మరోవైపు?గ్రహీతల నుంచి 50 నుంచి 60 లక్షలు వసూలు చేసినట్లు సమాచారం.

# మే 15 నుంచి సరస్వతి పుష్కరాలు

వరంగల్: తెలంగాణలో సరస్వతి పుష్కరాలు జరగనున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలంగాణలో సరస్వతి పుష్కరాలు జరుగుతుండటం విశేషం. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో ఈ సంవత్సరం మే నెలలో 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఈ సరస్వతి పుష్కరాలు నిర్వహించనున్నారు. ఈ పుష్కరాలను ఘనంగా నిర్వహించాలని ఆయా శాఖలను ప్రభుత్వం ఆదేశించింది. పుష్కరాల ఏర్పాట్ల కోసం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయశాఖ రూ.25 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్వర్వులిచ్చారు. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో భక్తులకు మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం తదితర పనులను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సురేఖ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్‌లను ఆదేశించారు.అన్ని శాఖలు సమన్వయంతో పనులు చేపట్టి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి సురేఖ సూచించారు. రాష్ట్ర ఏర్పాటయ్యే కంటే ముందు.. 2013లో వచ్చిన సరస్వతి నది పుష్కరాలను కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్వహించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తుచేశారు. స్వరాష్ట్రంలో గతంలో కంటే మిన్నగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా.. అత్యంత వైభవోపేతంగా సరస్వతి నది పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.సరస్వతి పుష్కరం అనేది సరస్వతి నదికి జరిగే పండుగ. ఇది సాధారణంగా ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. సరస్వతి నదిని త్రివేణి సంగమం వద్ద ప్రవహించే “అంతర్వాహిని” (అదృశ్య నది)గా పరిగణిస్తారు. ఈ పుష్కరాన్ని బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించినప్పటి నుంచి 12 రోజుల పాటు ఆచరిస్తారు. ఇప్పటికే ఈ పుష్కరాల కోసం.. కాళేశ్వరం ఆలయ ముఖ్య అర్చకులు ముహూర్తాన్ని నిర్ణయించి అందుకు సంబంధించిన లేఖను ప్రభుత్వానికి అందజేసినట్లు సమాచారం.2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతుందని.. మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని కాళేశ్వరం పుణ్యక్షేత్ర ఆలయ అర్చకులు వివరించారు. మే 15 నుంచి 26 వరకు పుష్కర కాలం ఉ ంటుందని వివరించారు. ఈ మేరకు పుష్కరాల నిర్వహణ తేదీలను రేవంత్ర రెడ్డి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.

# ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్సీ

కరీంనగర్: ఓ ల్యాండ్ కబ్జాపై విచారణ జరపాలంటూ ఎమ్మెల్సీ పెట్టిన ఓ కంప్లైంట్ కొత్త చర్చకు దారి తీస్తోంది. అక్రమ పట్టాల వ్యవహారంలో ధరణిని అడ్డు పెట్టుకుని ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేశారనుకుని ఎమ్మెల్సీ రాసిన లేఖ ఇప్పుడు రచ్చకు దారి తీసింది. ఎరక్కపోయి ఇరుక్కుపోయిందెవరు.?చివరికి బుక్కయ్యేదెవరు.? అనుకోకుండా.. ఒక్కసారిగా తెరమీదకు వచ్చిన ల్యాండ్ స్కామ్. ఆరేళ్ల కింద జరిగిన భూఆక్రమణ బాగోతం. ఇప్పుడు సడెన్‌గా హాట్ టాపిక్ అయింది. జగిత్యాల సెంట్రిక్‌గా సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ వర్సెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నట్లుగా మారిపోయింది సీన్. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మధ్య పంచాయితీతో ఓ పెద్ద భూకుంభకోణం బట్టబయలైంది.అసైన్డ్ భూముల ఆక్రమణల వెనుక ఎమ్మెల్యే అనుచరులున్నారనే అనుమానం తో విచారణ జరపాలంటూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రాసిన లేఖ ఇప్పుడు రచ్చ లేపుతోంది. ఇందులో ఎమ్మెల్యే సంజయ్ అనుచరులు ఎవరూ లేకపోగా..మిగతా అన్ని పార్టీల నేతలు ఇరుక్కుపోయే పరిస్థితి వచ్చిందట.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ టార్గెట్‌గా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వాడిన అస్త్రం బెడిసి కొట్టిందన్న టాక్ వినిపిస్తోంది. ఎమ్మెల్యేను ఇరికించబోతే..ఇంకెవరెవరో ఇరుక్కుపోయే పరిస్థితి వచ్చిందన్న టాక్ పొలిటికల్ సర్కిల్స్‌లో నడుస్తోంది. ఎమ్మెల్యే సంజయ్ టార్గెట్‌గా వేసిన బాణం ఇప్పుడు ఆయనకి తప్ప అందరికి తగులుతుందట.జీవన్ రెడ్డి వేసిన బాణం తగిలి చాలామంది విలవిలలాడుతున్న పరిస్థితి. అయితే ఈ ప్రభుత్వ భూముల కబ్జాల వ్యవహారం మొదలైందే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనే చర్చ మొదలైంది. ఇదిప్పుడు జీవన్‌రెడ్డికే ఇబ్బందికరంగా మారుతోందట. గత ఆరేళ్లుగా కాంగ్రెస్ ఎమ్మెల్సీగా జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా సంజయ్‌లే ఉన్నారు. అయితే ఇప్పుడే ఈ వ్యవహారం ఎందుకు తెరపైకి జీవన్‌రెడ్డి తెచ్చారనే చర్చ జగిత్యాలో జోరుగా సాగుతోంది.జీవన్ రెడ్డి రాజేసిన భూపట్టాల వ్యవహారం కాస్త చాలా మంది నేతల పొలిటికల్ కేరీర్‌పై ప్రభావం చూపే అవకాశాలున్నట్లుగా చర్చ సాగుతుంది. జగిత్యాలకు దగ్గరలో ఉన్న నర్సింగపూర్ గ్రామ శివారులోని 437 సర్వే నంబర్‌లోని గల ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా రిజిస్టేషన్ చేయించుకున్నారనే అంశంపై విచారణ చేయాలంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ రాశారు. దీంతో ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు విచారణ చేపట్టారుప్రాథమికంగా ఇచ్చిన నివేదికలో వంద ఎకరాల ప్రభుత్వ భూమికి అక్రమంగా పట్టాలు వచ్చినట్లుగా అధికారులు చెబుతున్నారు. ధరణి పోర్టల్ ప్రారంభమైన మొదట్లో అక్రమంగా పట్టాలు చేసుకున్నట్లుగా అధికారులు గుర్తించారు. ధరణి పోర్టల్ వచ్చినప్పుడు బీఆర్ఎస్ తరపున సంజయ్ ఎమ్మెల్యేగా ఉండడంతో ఆయన హయాంలోనే అక్రమాలు జరిగాయనే ప్రచారం మొదలు పెట్టారట జీవన్ వర్గీయులు. భూ కుంభకోణం వ్యవహారం వెనుక ఎమ్మెల్యే హస్తం ఉందని భావించారు. కానీ అధికారుల విచారణలో బయటకు వచ్చిన పేర్లతో సంజయ్‌కి క్లీన్ చిట్ వచ్చినట్లు అయిందన్న చర్చ జరుగుతోంది.అక్రమంగా కబ్జాలు, రిజిస్ట్రేషన్ల వెనుక రాజకీయ నాయకులే కాదు, అధికారుల కుటుంబ సభ్యులు పేర్లు బయటపడ్డాయి. అయితే ఇక్కడే ఇంకో అసలు ట్విస్ట్ ఉందంటున్నారు ఎమ్మెల్యే సంజయ్. అసలు తాను రాజకీయాల్లోకి రాక ముందే రిజిస్ట్రేషన్లు జరిగాయంటూ.. పరోక్షంగా బాల్‌ని జీవన్ రెడ్డి కోర్టులో వేస్తున్నారు సంజయ్. అంటే జీవన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సయయంలో నర్సింగపూర్ భూములు కబ్జాకు గురయ్యాయేనేది ఎమ్మెల్యే సంజయ్ చెప్పకనే చెప్తున్నారు. జీవన్‌రెడ్డి ఆనాడు ఎందుకు స్పందించలేదు. ఇంత కాలం ఎందుకు సైలెన్స్‌గా ఉన్నారు. ఇప్పుడే ఎందుకు తెరపైకి తీసుకొచ్చారంటూ భూకబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలు ఫైర్ అవుతున్నారు. భూ కుంభకోణం వ్యవహారంలో సంజయ్ ఇరకాటంలో పడతారనుకుంటే..అది ఆయనకే కలిసి వచ్చినట్లు అయిందన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పుడు ఈ స్థలాన్ని ఎస్సీ, ఎస్టీలకు మంజూరు చేయించి క్రెడిట్ కొట్టేసే ప్లాన్ చేస్తున్నారట ఎమ్మెల్యే సంజయ్.

# గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి

వరంగల్: తెలంగాణ పల్లెల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఫీవర్ మె?దలైంది. సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారా? అని ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. లీడర్లు గ్రామాల్లోనే మకాం వేసి మంచి, చెడులతో సంబంధం లేకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొని ఓటర్లతో మమేకమవుతున్నారు. మరికొందరైతే గ్రామానికి అది చేస్తాం..ఇది చేస్తామని ప్రత్యేకంగా మేనిఫెస్టో సైతం రిలీజ్ చేస్తున్నారు. తమను గెలిపిస్తే.. గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీ లు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై కీలక అప్డేట్ వచ్చింది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలనే దానిపై త్వర లోనే రేవంత్ ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోనుంది. ఈ మేరకు కొద్దిరోజుల్లో కేబినెట్ భేటీ నిర్వహించి ఎన్నికల కార్యాచరణపై చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో జనవరి 26 నుంచి ఇంది రమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా పథకాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలోనే పంచా యతీ ఎన్నికలు నిర్వహించటానికి ఇదే సరైన సమయమని ఎమ్మెల్యే ల నుంచి ప్రతిపాదన వచ్చినట్లు తెలిసింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తేలాల్సి ఉంది. కోర్టు ఆదేశాల మేరకు రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి నివేదికను సిద్ధం చేయగా.. త్వరలోనే సర్కార్‌కు సమర్పించనుంది. నివేదికపై చర్చించేందుకు కేబినెట్ భేటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. ఈ భేటీలో కమిషన్ నివేదికను ఆమోదించి... ఆ తర్వాత హైకోర్టుకు సమర్పించే అవకాశం ఉంది. మరోవైపు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి బీసీ కమిషన్ నివేదికపై చర్చించి, రిజర్వేషన్లపై తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వ పంపించాలనే ప్రతిపాదన కూడా ఉంది. ఈ నేపథ్యంలో అన్ని కోణాల్లో చర్చించిన తర్వాతే పంచాయతీ ఎన్నికలపై ముందుకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. మెత్తంగా ఫిబ్రవరి చివరి వారంలో నోటిఫికేషన్ వస్తుందని భావిస్తుండగా. త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇక గతేడాది ఫిబ్రవరి 1న సర్పంచ్‌ల పదవీ కాలం ముగియ గా.. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది.

# హైడ్రా అంటే నమ్మకం...

హైదరాబాద్: హైదరాబాద్ డిజాస్టర్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్’ ను ప్రజలు విశ్వసించారు. ఎందుకో తెలియదు కానీ.. దానికి ఫిర్యాదు చేస్తే తమ సమస్యకు వెంటనే పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు. అందుకే హైడ్రా అధికారులు నిర్వహించే ప్రజావాణికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది. ప్రతి సోమవారం ప్రజల నుంచి వినతులను స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ నిర్ణయించిన తర్వాత హైదరాబాద్ పరిధిలో ఉన్న అనేక ఆక్రమణల గురించి సమస్యలు ఎక్కువగా హైడ్రా అధికారులకు అందుతున్నాయి. ప్రతి సోమవారం క్రమం తప్పకుండా ప్రజావాణి నిర్వహిస్తుండటంతో ప్రజలు కూడా వారిని నమ్మి అక్కడకు వచ్చి వినతులను సమర్పిస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా హైదరాబాద్ నగర పరిధిలో అనేక ఆక్రమణలు చోటు చేసుకున్నాయి. పోలీసులకు, రెవెన్యూ అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించకున్నా లాభంలేదు. వ్యక్తిగతంగా తమ భూములను ఆక్రమించారని కొందరు, నాలాలను, చెరువులను ఆక్రమించి నిర్మాణాలను చేపడుతున్నారని ఇలా అనేక రకాలుగా అక్రమాలు సాగుతున్నా అధికారులు పట్టించుకోలేదు. ఈ సమయంలో హైడ్రా రావడం, అది వేగంగా వెళ్లి బుల్ డోజర్ తో కూల్చివేతలను ప్రారంభిచండంతో ప్రజల్లో ఒక నమ్మకం ఏర్పడింది. మిగిలిన శాఖల అధికారులు చుట్టూ తిరిగే కంటే హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేస్తే ఆక్రమణలను తొలగిస్తారన్న నమ్మకం ఏర్పడింది. అందుకే ప్రతి సోమవారం జరిగే హైడ్రా ప్రజా వాణి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి తమ ఫిర్యాదులు అందచేస్తున్నారు. ఇప్పటి వరకూ వందలసంఖ్యలో ఫిర్యాదులు హైడ్రా అధికారులకు అందాయి. మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులపై కూడా కొన్ని ఫిర్యాదులు అందాయి. అయితే అందులో నిజానిజాలను పరిశీలించిన తర్వాత న్యాయపరమైన చిక్కులు ఏవీ లేకపోతే వెంటనే హైడ్రా అధికారులు రంగంలోకి దిగి కూల్చివేతలను ప్రారంభిస్తున్నారు. ప్రధానంగా నాలాలను, చెరువులను హైదరాబాద్ నగరంలో ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అదే సమయంలో వ్యక్తిగత సమస్యలు కూడా ఎక్కువగానే వస్తున్నట్లు హైడ్రా అధికారులు చెబుతున్నారు. కూడా హైడ్రా కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం జరుగుతుంది. ఉదయం పదిన్నర గంటలకు ఫిర్యాదులను నేరుగా ప్రజల నుంచి స్వీకరిస్తారు

# పదకొండు జిల్లాలకు విస్తరణ

**- రవాణా, నీటివనరులు, పెట్టుబడులకు అనువైన ప్రాంతాలే లక్ష్యంగా..**

**- హెచ్ఎమ్‌డీఏలోకి మరో 32 మండలాలు చేరిక**

**- ఆరు జోన్లను పది జోన్లకు పెంచే అవకాశం**

**- పరిపాలనా సౌలభ్యం దిశగా ప్రణాళికలు**




రంగారెడ్డి: హైదరాబాద్ మహానగరం అభివృద్ధి దృష్ట్యా మహానగర విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ మహానగర మాస్టర్ ప్లాన్ ఉండాలని భావించిన ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం 2030 వరకు ఉన్న మాస్టర్ ప్లాన్ నగర అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తున్నదని, అయితే భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలకు తావు ఇవ్వకుండా ఈ మాస్టర్ ప్లాన్ ఉండాలని 2050 వరకు నగర అభివృద్ధి అవసరాలను దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయనున్నట్టు అధికారులు తెలుపుతున్నారు. ఈ ఏడాది చివరాఖరిలో మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయనున్నట్టు అధికారులు తెలుపుతున్నారు.

హెచ్ఎమ్‌డీఏ ప్రస్తుతం 7,257 చదరవు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఏడు జిల్లాల్లో విస్తరించి ఉంది. అయితే ప్రస్తుతం నగర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని దీన్ని విస్తరించేందుకు హెచ్ఎమ్‌డీఏ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, మెదక్, మేడ్చల్-మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, సిద్దిపేటతో పాటు కొత్తగా నల్లగొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వికారాబాద్ పలు మండలాలను చేర్చనున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం 74 మండలాలు ఉండగా వాటి సంఖ్య వంద దాటనుంది. ఇలా మరో 4 జిల్లాలు, 32 మండలాలు హెచ్ఎండీఏలో చేరనున్నట్టు తెలుస్తోంది. విస్తరణతో పాటు పరిపాలనా సౌలభ్యం కోసం ప్రస్తుతం ఆరు జోన్లుగా ఉన్న హెచ్ఎమ్‌డీఏను 10 జోన్లకు పెంచనున్నట్టు అధికారులు తెలుపుతున్నారు. మహానగరానికి 2050 వరకు ఎలాంటి సౌకర్యాలుండాలి.. రహదారుల అనుసంధానం నుంచి రెసిడెన్షియల్ జోన్లు, పారిశ్రామిక జోన్లు, అర్బన్ నోడ్లు, గ్రీన్ జోన్లు, గ్రిడ్ రోడ్లు ఎక్కడెక్కడ ఎంతెంత ఉండాలన్న విషయం పొందుపర్చనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఐదు మాస్టర్‌ప్లాన్‌లు అమల్లో ఉన్నాయి. పాత బల్దియా, జీహెచ్ఎంసీ, ఎయిర్‌పోర్టు అథారిటీ, సైబరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ, విస్తరిత ప్రాంతాల అభివృద్ధి ప్లాన్ -2023 ఉన్నాయి. కొన్నిసార్లు ఒక ప్రాంతం రెండు మాస్టర్ ప్లాన్‌లో పరిధిలోకి వస్తుండటంతో రకరకాల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గూగుల్ మ్యాపులు, స్థానిక రెవెన్యూ మ్యాపులు, గ్రామాల మ్యాపులు, ఎన్‌జీఆర్ఐ, నేషనల్ రిమోట్ సెన్సింగ్‌ను తీసుకొని కొత్త సాంకేతిక విధానంతో తప్పులకు ఆస్కారం లేకుండా రూపొందించడానికి కసరత్తు చేస్తున్నారు. ఇక నుంచి ఒకటే మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా ఆయా స్థానిక సంస్థలు, ఇతర అథారిటీలు తమ ప్రణాళికలు రూపకల్పన చేయనున్నాయి.

# వంద శాతం పన్నులు వసూలు చేయాలి

సిద్దిపేట: మున్సిపాలిటీలలో 100% పన్నులు వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సమీకృత సిద్దిపేట జిల్లా కార్యలయ సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మున్సిపల్ కమీషనర్ మరియు ఇతర సిబ్బందితో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ అన్ని మున్సిపాలిటీలలో ప్రాపర్టీ టాక్స్, షాప్ రెంట్స్, ట్రేడ్ లైసెన్స్ ఫీజు మరియు ఇతరత్రా పన్నులకు సంబంధించి 100%వసూలు చేయాలని తెలిపారు. ఫిబ్రవరి మాసం పూర్తిఅయ్యేవరకు పన్ను వసూలు పూర్తి అయ్యేలా మున్సిపల్ సిబ్బంది పనిచెయ్యాలన్నారు. ప్రతి మున్సిపాలిటీలో పక్కా ప్రణాళికతో ఫీల్డ్ లో పన్ను వసూలు చెయ్యాలని తెలిపారు. పన్ను వసూలు కోసం మెప్మా అధికారులు మరియు ఇతర సిబ్బంది సైతం పనిచేయ్యాలని సూచించారు. రోజువారిగా పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎలా పర్యవేక్షణ జరుగుతదో పెండింగ్ బకాయిలను సైతం వసూలు కూడా అదే ప్రాతిపదికన చెయ్యాలని మున్సిపల్ కమిషనర్లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల మున్సిపల్ కమిషనర్లు నరసయ్య, రమేష్, మల్లికార్జున్, నాగేందర్, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి, సిద్దిపేట్ మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ లో సత్తా చాటిన టీమిండియా ప్లేయర్లు... తిలక్ కెరీర్ బెస్ట్ ర్యాంక్!

**- యువ ఆటగాళ్లు తిలక్ వర్మ, వరుణ్ చక్రవర్తికి కెరీర్ బెస్ట్ ర్యాంకులు**

**- బ్యాటింగ్ విభాగంలో తిలక్‌కు రెండో ర్యాంక్ బౌలింగ్ విభాగంలో వరుణ్ చక్రవర్తికి ఐదో ర్యాంక్**




ఐసీసీ బుధవారం విడుదల చేసిన టీ20 ర్యాంకింగ్స్ లో టీమిండియా ప్లేయర్లు సత్తా చాటారు. యువ ఆటగాళ్లు తిలక్ వర్మ, వరుణ్ చక్రవర్తి అదరగొట్టారు. ఇటీవల అద్భుతంగా రాణిస్తున్న తెలుగు కుర్రాడు తిలక్ వర్మ బ్యాటింగ్ విభాగంలో కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించాడు. గతేడాది నవంబర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో వరుసగా రెండు శతకాలు బాదిన తిలక్... ప్రస్తుతం స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న సిరీస్‌లోనూ బ్యాట్ ఝుళిపిస్తున్నాడు. రెండో టీ20లో అజేయంగా 72 పరుగులు చేసి, భారత జట్టును ఒంటి చేత్తో గెలిపించాడు. ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్న తిలక్ భారీ ఇన్నింగ్స్‌లతో ఆకట్టుకుంటున్నాడు. అదే ఇప్పుడు అతడిని కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించేలా చేసింది. ప్రస్తుతం 832 రేటింగ్ పాయింట్స్ తో తిలక్ ఏకంగా రెండో స్థానంలో నిలిచాడు. ఇక ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ (855 రేటింగ్ పాయింట్స్) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. భారత జట్టు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 4వ ర్యాంక్ దక్కించుకున్నాడు. మరోవైపు బౌలింగ్ విభాగంలో టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కూడా టీ20 ర్యాంకింగ్స్ లో అదరగొట్టాడు. ఏకంగా 25 స్థానాలు ఎగబాకి 5వ ర్యాంక్ దక్కించుకున్నాడు. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్ లో నిలకడగా రాణిస్తున్న వరుణ్ ప్రస్తుతం 679 రేటింగ్ పాయింట్స్‌తో 5వ ర్యాంక్‌లో నిలిచాడు. భారత జట్టు మరో స్పిన్నర్ అక్షర్ పటేల్ కూడా 5 స్థానాలు మెరుగుపర్చుకుని 11వ ర్యాంక్ సాధించాడు. ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ టాప్‌లో నిలిచాడు.

టీ20ల్లో టాప్-5 బ్యాటర్లు..

1. ట్రావిస్ హెడ్- 855 (రేటింగ్ పాయింట్స్)
2. తిలక్ వర్మ- 832 (రేటింగ్ పాయింట్స్)
3. ఫిల్ సాల్ట్- 782 (రేటింగ్ పాయింట్స్)
4. సూర్యకుమార్ యాదవ్- 763 (రేటింగ్ పాయింట్స్)
5. జోస్ బట్లర్- 749 (రేటింగ్ పాయింట్స్)

టీ20ల్లో టాప్-5 బౌలర్లు

1. ఆదిల్ రషీద్ (ఇంగ్లాండ్)- 718 (రేటింగ్ పాయింట్స్)
2. ఆకీల్ హొసెన్ (వెస్టిండీస్)- 707 (రేటింగ్ పాయింట్స్)
3. వానిందు హసరంగ (శ్రీలంక) - 698 (రేటింగ్ పాయింట్స్)
4. ఆడమ్ జంపా (ఆస్ట్రేలియా)- 694 (రేటింగ్ పాయింట్స్)
5. వరుణ్ చక్రవర్తి (భారత్) - 679 (రేటింగ్ పాయింట్స్)

# ఏందయ్యా ఆ బ్యాటింగ్.. పాండ్యాపై మాజీ క్రికెటర్లు ఫైర్



ఇంగ్లండ్ జట్టుతో జరిగిన మూడో టీ20లో హార్దిక్ పాండ్యా బ్యాటింగ్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు మాజీ క్రికెటర్లు పాండ్యా ఆట తీరుపై మండిపడుతున్నారు. టీ20లో ఆది నుంచే వేగంగా ఆడాల్సి ఉంటుందని.. కానీ, పాండ్యా మాత్రం బంతులను వృథా చేయడంపై పార్థివ్ పటేల్, ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మిడిల్ ఓవర్లలోనూ హార్దిక్.. దూకుడుగా ఆడకుండా నెమ్మదిగా బ్యాటింగ్ చేయడం టీమిండియాకు నష్టం జరిగేలా చేసిందన్నారు. ఓ వైపు జట్టు వికెట్లు కోల్పోతుండగా.. మరోవైపు రన్ రేట్ పెరుగిపోతున్నా.. మెయిన్ బ్యాటర్ గా క్రీజులో ఉన్న పాండ్యా ప్రత్యర్థులపై ఒత్తడి పెంచే విధంగా షాట్లు ఆడకుండా సింగిల్స్ కే పరిమితమయ్యాడని విమర్శించారు. తన ఇన్నింగ్స్ లో 35 బంతులు ఎదుర్కొన్న పాండ్యా.. కేవలం 40 పరుగులు మాత్రమే చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక, ధ్రువ్ జురెల్‌ను కూడా సరిగ్గా వినియోగించుకోవడం లేదని.. ఇప్పటికే తనేంటో నిరూపించుకున్న జురెల్ ను లోయర్ ఆర్డర్ లో బ్యాటింగ్ కు పంపడాన్ని మాజీలు తప్పుబడుతున్నారు. భారత బ్యాటింగ్ ఆర్డర్ సరిగా లేదని కెవిన్ పీటర్సన్ అన్నాడు. జురెల్ ను ఇంకాస్త ముందుగా బ్యాటింగ్ కు పంపించాల్సిందని పేర్కొన్నాడు. కాగా, మంగళవారం జరిగిన మూడో టీ20 మ్యాచ్ లో టీమిండియాపై ఇంగ్లండ్ 26 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లీష్ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన టీమిండియా.. వరుసగా వికెట్లు చేజార్చుకుంది. ఓపెనర్ సంజు శాంసన్(03), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(14)లు మరోసారి విఫలమయ్యారు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ(24) ఉన్నంత సేపు దూకుడుగా ఆడాడు. ఆ తర్వాత ఎవరూ చెప్పుకోదగ్గ స్కోరు చేయలేకపోయారు. హార్దిక్(40) కీలక సమయంలో ఔటయ్యాడు.దీంతో భారత్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 145 పరుగులకే పరిమితమైంది.

# అతడే మా కొంప ముంచాడు: సూర్యకుమార్

హైదరాబాద్: మూడో టి20లో టీమిండియా ఓటమి చవి చూడడంతో హ్యాట్రిక్‌కు బ్రేక్ పడింది. మూడో టి20లో ఇంగ్లాండ్ జట్టు 26 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంగ్లాండ్ స్పిన్నర్ అదిల్ రషీద్ నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసి ఒక వికెట్ తీసి 15 పరుగులు ఇచ్చాడు. ఈ సందర్భంగా కెప్టెన్ సూర్యకుమార్ స్పందించారు. రషిద్ అద్భుతంగా బౌలింగ్ చేయడంతోనే ఇంగ్లాండ్ గెలిచిందని సూర్యకుమార్ తెలిపాడు. తిలక్ వర్మను అదిల్ ఔట్ చేయడంతో మ్యాచ్ టర్న్ అయిందన్నారు.



అతడు కనీసం స్ట్రైక్ రొటేట్ చేయనీయలేదని, ప్రపంచంలో అత్యుత్తమ బౌలర్‌గా కొనసాగుతున్నాడని ప్రశంసించారు. మ్యాచ్‌కు మంచు ప్రభావం ఎక్కువగా ఉంటుందని భావించామని, కానీ అలా జరగలేదన్నారు. హార్ధిక్ పాండ్యా, అక్షర్ పటేల్ క్రీజులో ఉన్నప్పుడు టీమిండియా చేతిలోనే మ్యాచ్ ఉందన్నారు. జట్టులోకి ఎక్కువ మంది స్పిన్నర్లు అందుకే తీసుకున్నామని, బౌలింగ్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేదని, వరుణ్ చక్రవర్తి బౌలింగ్ బాగుందన్నారు. బ్యాటింగ్‌లో ఇంకా తాము మెరుగుపడాలని, ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకుంటామని సూర్యకుమార్ తెలిపాడు.

# స్టీవ్ స్మిత్ అరుదైన మైలురాయి... సచిన్ తో కూడిన ఎలైట్ జాబితాలోకి ఆసీస్ క్రికెటర్!

**- టెస్టుల్లో 10వేల పరుగులు మార్క్‌ను అందుకున్న స్మిత్**

**- శ్రీలంకతో జరుగుతున్న మొదటి టెస్టులో ఈ ఘనత**

**- స్మిత్ కంటే ముందు ఈ ఫీట్ నమోదు చేసిన ముగ్గురు ఆసీస్ ప్లేయర్లు**

**- ఓవరాల్‌గా ఈ మైలురాయి సాధించిన 15వ ఆటగాడు స్మిత్**




ఆస్ట్రేలియా స్టార్ ఆటగాడు స్టీవ్ స్మిత్ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. స్మిత్ టెస్టుల్లో 10 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఇవాళ్టి నుంచి గాలే స్టేడియంలో శ్రీలంకతో మొదలైన మొదటి టెస్టులో మొదటి రోజు తాను ఎదుర్కొన్న తొలి బంతికే రన్ చేసిన స్మిత్ 10 వేల పరుగుల మైలురాయిని నమోదు చేశాడు. దీంతో ఈ ఫీట్ అందుకున్న ప్రపంచ దిగ్గజ బ్యాటర్ల సరసన చేరాడు. కాగా, స్మిత్ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ) సిరీస్‌లోనే ఈ మైలురాయిని చేరతాడనుకున్నా 9,999 పరుగుల వద్ద ఆగిపోయాడు. ఇక స్మిత్ కంటే ముందు ముగ్గురు ఆసీస్ ఆటగాళ్లు మాత్రమే ఈ ఘనత సాధించారు. రికీ పాంటింగ్, స్టీవ్ వా, అలెన్ బోర్డర్ అతని కంటే ముందు ఈ ఫీట్ నమోదు చేశారు. దాంతో ఈ ఘనత సాధించిన నాలుగో ఆస్ట్రేలియా క్రికెటర్‌గా స్మిత్ అవతరించాడు. ఓవరాల్‌గా ఈ ఫీట్ సాధించిన 15వ ఆటగాడు స్మిత్. స్మిత్ 115 టెస్టుల్లో ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. అతని కంటే ముందు ఒక్క బ్రియన్ లారా మాత్రమే ఫాస్టెస్ట్‌గా (111 టెస్టుల్లో) ఈ ఫీట్ నమోదు చేశాడు. ఇక సచిన్ టెండూల్కర్, కుమార సంగక్కర ఇద్దరూ కూడా 10 వేల పరుగుల మార్క్‌ను అందుకునేందుకు 195 టెస్టులు ఆడారు. రికీ పాంటింగ్ 196 టెస్టుల్లో ఈ మైలురాయిని అందుకున్నారు.

# ఆస్ట్రేలియాకు షాకిచ్చిన పసికూన.. కానీ..

ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ 2025 ఆసక్తికరంగా సాగుతోంది. తాజాగా ఆఖరి సూపర్ సిక్స్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టుకు లంక షాకిచ్చింది. ఈ మెగా టోర్నీలో విజయాలతో దూసుకెళ్తోన్న ఆసీస్‌ను శ్రీలంక ఓడించింది. 12 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే ఈ విజయం సాధించినప్పటికీ లంక జట్టుకు సెమీస్ అదృష్టం కలుగలేదు. మరోవైపు ఓటమినీ అందుకున్నప్పటికీ ఇప్పటికే ఆసీస్ సెమీస్ బెర్త్ ను ఖరారు చేసేసుకుంది. మ్యాచ్ విషయానికొస్తే టాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగిన లంక నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 99 పరుగులు చేసింది. లంక ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు సంజన కవిండి (19), సుముదు నిసంసల (18) టాప్ స్కోరర్. ఆసీస్ బౌలర్లలో లిల్లీ బాస్సింగ్‌వైత్ 3 వికెట్లు తీయగా.. హస్రత్ గిల్, టెగాన్ విలియమ్సన్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనలో లంక బౌలర్లు చేలరేగారు. దీంతో ఆస్ట్రేలియా నిర్ణతీ 20 ఓవర్లో 8 వికెట్ల నష్టానికి 87 పరుగులే చేసింది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో బ్రే (27) టాప్ స్కోరర్‌గా నిలిచింది. మిగతా వారు నామమాత్రపు పరుగులు చేయడానికి కూడా ఇబ్బంది పడ్డారు.



**లంకకు తప్పని నిరాశ - సెమీ ఫైనల్ ఎప్పుడంటే**

గ్రూప్ స్టేజ్ లో లంక జట్టు.. మలేసియా, విండీస్ జట్లపై విజయాలను అందుకున్నప్పటికీ భారత్ చేతిలో దారుణంగా ఓడిపోయింది. దీంతో సెమీస్ అవకాశాలను క్లిష్టంగా మారాయి. ఆ తర్వాత కూడా సూపర్-6లో జరిగిన మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో రద్దైంది. ఫలితంగా లంక సెమీస్ ఆశలు గల్లంతయ్యాయి. దీంతో గ్రూప్-1 నుంచి భారత్, ఆస్ట్రేలియా సెమీస్ కు అర్హత సాధించాయి. గ్రూప్-2 నుంచి సౌతాఫ్రికా, ఇంగ్లాండ్ సెమీకు ఎంటర్ అయ్యాయి. జనవరి 31 తొలి సెమీ ఫైనల్ లో ఆస్ట్రేలియా - సౌతాఫ్రికా తలపడనున్నాయి. రెండో సమీ ఫైనల్ లో భారత్ - ఇంగ్లాండ్ పోటీ పడనున్నాయి.

# జెట్ స్పీడ్ తో దూసుకెళ్లిన వరుణ్, తిలక్ వర్మ

టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తుతం కెరీర్ లో సూపర్ ఫామ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న టీ20 సిరీస్‌లో భాగంగా ఇప్పటి వరకు జరిగిన మూడు మ్యాచుల్లోనూ అదిరే ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అయితే ఇప్పుడీ ప్రదర్శనతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో దూసుకెళ్లాడు. బౌలింగ్ లో కెరీర్‌లోనే అత్యుత్తమ ర్యాంకును అందుకున్నాడు. ఏకంగా 25 స్థానాలు ఎగబాకి ఐదో ర్యాంకుకు చేరుకున్నాడు. తిలక్ వర్మ కెరీర్ బెస్ట్ ర్యాంక్ బ్యాటింగ్ విభాగంలో మూడో స్థానంలో ఉన్న తిలక్ వర్మ.. తాజా ర్యాంకింగ్స్ లో రెండో స్థానానికి దూసుకెళ్లాడు. 832 పాయింట్లతో సెకండ్ ప్లేస్ లో నిలిచాడు. ప్రస్తుతం టాప్ ప్లేస్ లో 855 పాయింట్లతో ట్రావిస్ హెడ్ కొనసాగుతున్నాడు. సూర్య కుమార్ యాదవ్, జోస్ బట్లర్ నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు.

**బౌలింగ్ ర్యాంకింగ్స్ టాప్ - 10 వీరే**

బౌలింగ్ ఇంగ్లాండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ మళ్లీ తన అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఒక స్థానం ఎగబాకి టాప్ ప్లేస్ లోకి వెళ్లాడు. ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ 13 స్థానాలు ముందుకు జరిగి ఆరో స్థానంలో నిలిచాడు. టీమిండియా అక్షర్ పటేల్ ఐదు ర్యాంకులు జంప్ చేసి.. 11వ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ 9వ



ర్యాంకులో నిలిచాడు. రవి బిష్ణోయ్ ఐదు స్థానాలు కిందకి పడి 10వ స్థానంలో నిలిచాడు.

1.718 రేటింగ్ పాయింట్లతో ఆదిల్ రషీద్ అగ్రస్థానం,
2.707 రేటింగ్ పాయింట్లతో అకీల్ హొసేన్ రెండో స్థానం
3.698 రేటింగ్ పాయింట్లతో వానిందు హసరంగ మూడో స్థానం
4.694 రేటింగ్ పాయింట్లతో ఆడమ్ జంపా నాలోగో స్థానం
5.679 రేటింగ్ పాయింట్లతో వరుణ్ చక్రవర్తి ఐదో స్థానం

# 'కంట్రోల్ చేయలేం.. అర్జెంట్ గా ఎక్స్‌ట్రా ఫోర్స్ కావాలి' - పోలీస్ షాక్!!

“సార్ తక్కువ అంచనా వేశాం. ఈ అభిమానుల్ని కంట్రోల్ చేయాలంటే మనకు మరింత సెక్యూరిటీ ఫోర్స్ అవసరం. దయచేసి మరింత మందిని వీలైనంత త్వరగా ఈరోజే పంపించండి”..ఏంటి అర్థం కాలేదా?... కోహ్లీ రంజీ మ్యాచ్ కోసం బందోబస్త్ కు వచ్చిన ఓ పోలీస్ అధికారి.. తనపై అధికారితో చెప్పిన మాటలివి. సరే, ఇప్పుడు అర్థమై ఉంటది కదా అక్కడ అసలు ఏం జరిగిందనేది. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రంజీ మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. దాదాపు 13 ఏళ్ల తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. ఢిల్లీ తరఫున జనవరి 30న రైల్వేస్ జట్టుతో తలపడనున్నాడు. దీనికోసం ఇప్పటికే ఢిల్లీ టీమ్ తో కలిసి అరుణ్ జెట్లీ స్టేడియంలో ప్రాక్టీస్ కూడా మొదలు పెట్టాడు. అయితే ఈ మ్యాచ్ కోసం ఢిల్లీ క్రికెట్ సంఘం భారీ బందోబస్త్ ను ఏర్పాటు చేస్తోంది. ఎందుకంటే కోహ్లీకి ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ మ్యాచ్ కు భారీ సంఖ్యలో ఫ్యాన్స్ స్టేడియానికి వస్తారని అంచనా వేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది.దాదాపుగా 10వేల మందికిపైగా ప్రేక్షకులు వస్తారని.. భద్రతను పటిష్టం చేస్తోంది.

**కంగుతిన్న పోలీస్ అధికారి**

అయితే మ్యాచ్ జరగడానికి రెండు రోజుల ముందే అరుణ్ జెట్లీ స్టేడియంలో కోహ్లీ ప్రాక్టీస్ చేస్తోన్న సంగతి తెలిసి.. అభిమానులు ముందుగానే మైదానానికి తరలి వస్తున్నారు. విరాట్ చూసేందుకు ఎగబడుతున్నారు. జర్నలిస్టులు, కెమెరా మెన్స్ కూడా చాలా మంది అక్కడికి చేరుకుని విరాట్ ను క్లిక్ మనిపిస్తున్నారు. ఈ క్రమంలోనే మైదానం గేట్లు దగ్గర, పరిసర ప్రాంతాల్లో, భారీ ఎత్తున ఫ్యాన్స్



గూమిగుడారు. దీంతో అక్కడికి బందోబస్త్ కు వచ్చిన ప్రదీప్ రానా అనే ఢిల్లీకు చెందిన ఓ సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్.. అలర్ట్ అయ్యారు. కోహ్లీ కోసం వచ్చిన అభిమానుల్ని చూసి కంగుతిన్న ఆయన.. వారిని కంట్రోల్ చేసేందుకు మరింత మంది సెక్యూరిటీ ఫోర్స్ కావాలని తనపై అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఆ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

**ఫ్రీ ఎంట్రీ-లైవ్ మ్యాచ్**

ఇప్పటికే ఢిల్లీ క్రికెట్ సంఘం మ్యాచ్ జరగబోయే వచ్చే ఫ్యాన్స్ కోసం.. టికెట్ల అవసరం లేకుండానే ప్రతి ఒక్కరికీ ఫ్రీ ఎంట్రీ కూడా ఏర్పాటు చేసింది. నార్త్ ఎండ్, ఓల్డ్ క్లబ్ హౌస్‌ను కూడా ఓపెన్ చేయబోతుందని తెలిసింది. అదనపు సీటింగ్‌ను సిద్ధం చేయనుందని సమాచారం అందింది. అలానే ఈ మ్యాచ్ కు లైవ్ కవరేజీ ఇవ్వనున్నారు.జియో సినిమా ఓటీటీలో ఈ ఢిల్లీ మ్యాచ్ లైవ్ స్ట్రీమింగ్ కానుంది. ఈ మేరకు బీసీసీఐ తాజాగా ప్రకటించింది.

# హార్దిక్.. ఎవరైనా ఇలా చేస్తారా?

ఇంగ్లాండ్ తో జరిగిన మూడో టీ20లో టీమిండియా ఓటమిపై మాజీ క్రికెటర్లు స్పందిస్తున్నారు. ఓటమి గల కారణాలను విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో హార్దిక్ పాండ్య చాలా నెమ్మదిగా ఆడటం ఈ ఓటమికి కారణం అని అన్నారు. మిడిల్ ఓవర్లలో చాలా బంతులను వృథా చేయడం వల్లే భారత జట్టు ఓటమి చెందిందని అన్నారు.

ఈ మూడో టీ20 మ్యాచ్‌లో హార్దిక్ పాండ్య 35 బంతుల్లో 40 పరుగులు చేసి.. ఈ పోరులో టీమిండియా తరఫున అత్యధిక స్కోరు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అయినప్పటికీ జట్టును ఓటమి నుంచి తప్పించలేకపోయాడు. దీంతో ఇంగ్లాండ్ నిర్దేశించిన 172 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక భారత్ 145 పరుగులకే కుప్పకూలింది. ఈ నేపథ్యంలోనే భారత్ ఓటమికి కారణం హార్దిక్ పాండ్య అని విమర్శించారు మాజీ క్రికెటర్లైన పార్థివ్ పటేల్, కెవిన్ పీటర్సన్. అతడు స్ట్రైక్‌ను రొటేట్ చేయడంలో విఫలమయ్యాడని అన్నారు . టీ20ల్లో క్రీజ్‌లో కుదురుకోవడానికి చాలా తక్కువ బంతులు తీసుకోవాలని.. 20, 25 బంతులు తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు. “హార్దిక్ 35 బంతుల్లో 40 పరుగులు మాత్రమే చేశాడు. మ్యాచ్ క్లిష్ట పరిస్థితులోకి చేజారినప్పుడు దూకుడుగా ఆడాలి. పాండ్య అలా చేయలేదు. ఇన్నింగ్స్ ఆరంభంలో చాలా బంతులను వృథాగా వదిలేశాడు. కనీసం స్ట్రైక్‌ను రొటేట్ చేయడంలోనూ ఫెయిల్ అయ్యాడు.” అని టీమిండియా మాజీ వికెట్ కీపర్ పార్థివ్ పటేల్ అన్నాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**